లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,221 | పేజీలు -12 | బుధవారం -10 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

★ అభద్రతా భావంతో రేవంత్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్న కిషన్ రెడ్డి

★ రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రావాలని సవాల్

★ ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించినా రాజీనామా చేస్తానన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై, కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మిగతా 2 లో

2లో

రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోంది మేము 18 గంటలు

కష్టపడుతుంటే.. హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు: భట్టి విక్రమార్క

★ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు

★ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై

ధాన్యం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారు

★ కేంద్రం మొత్తం పంట సేకరిస్తే ఆ వడ్లను ఏం చేయాలి? ఆ డబ్బు ప్రజలదే కదా?

★ 2028లో అధికారంలోకి వస్తాం.. సింగరేణి ఉద్యోగులకు ఐటీ చెల్లింపులు లీయింబర్స్ చేస్తాం

★ డీఎంఎఫ్ నిధుల్ని దారి మళ్లించిన భారాస, కాంగ్రెస్ ప్రభుత్వాలు

★ క్రిటికల్ మినరళ్ల నుంచి కోల్ గ్యాసిఫికేషన్ వరకు భారీ ప్రణాళికలు

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మిగతా 2 లో

తెలంగాణకు భారీ వర్ష సూచన..
హైదరాబాద్‌లో మొదలైన వాన జోరు

●రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం

2లో

●గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చు

పశ్చిమ బెంగాల్‌లో పార్టీలో సంక్షోభం..
తృణమూల్ కాంగ్రెస్ ఏమన్నదంటే?

మమత నాయకత్వాన్ని పొగిడినవారే, ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన

ఇది అధికారం కోసం చేస్తున్న ద్రోహమని టీఎంసీ చీఫ్ విప్ వ్యాఖ్య

తృణమూల్ కాంగ్రెస్‌లో తీవ్రమైన అంతర్గత సంక్షోభం

ఎన్డీఏకు మద్దతిస్తామంటూ 20 మంది ఎంపీల తిరుగుబాటు

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) స్పందించింది. టీఎంసీ చీఫ్ విప్‌గా నియమితులైన కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ, గతంలో మమతా బెనర్జీ నాయకత్వాన్ని ఆకాశానికెత్తిన వారే, ఇప్పుడు పార్టీ అధికారంలో లేదనే మిగతా 2 లో

రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు
సీఎం చంద్రబాబు

●జూన్ 10, 11 తేదీల్లో దేశ రాజధానిలోనే బస

★ రెండు రోజుల పర్యటన నిమిత్తం నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం

★ తొలి రోజు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి హాజరు

అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లనున్నారు. నేడు, రేపు, ఆయన ఢిల్లీలో పలు కీలక సమావేశాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశం, నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉదయం 11:30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి మిగతా 2 లో

అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం
నాలుగు రోజులు చర్చపెట్టి వివరిస్తా"

కేసీఆర్, భాజపా నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

★ 'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు

★ లక్ష ఎల్ఐజీ, ఎంఐజీ గృహాలను నిర్మించేందర్నికు ప్రణాళిక సిద్ధం

ఫాంహౌస్‌లో ఉన్నారు. పన్నెండేళ్లుగా మోదీ ప్రధానమంత్రి. రెండేళ్లలోనే ఏం చేయలేదని నన్ను అడుగుతున్నారు కదా. అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం. మిగతా 2 లో

హైదరాబాద్: "పదే పదే రాష్ట్రానికి నువ్వేం చేశావని నన్ను అడుగుతున్నారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇప్పుడు

హర్ముజ్ జలసంధి వద్ద కుప్పకూలిన అమెరికా హెలికాప్టర్!

హర్ముజ్ జలసంధి సమీపంలో కూలిన యూఎస్ అపాచీ హెలికాప్టర్

2లో

ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఇద్దరు సిబ్బంది

పైలట్లు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక ప్రాంతంలో ఘటన

ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్న అధికారులు

నేడు విశాఖకు జగన్.. స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

● విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం

2లో

●ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం

●ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం

2లో

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే
ప్రమాదాలు: బొత్స సత్యనారాయణ

★ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స

★ బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య

★ మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో

'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'..
క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

★ విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం

★ విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్

★ మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ

★ కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ

★ ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

ఢిల్లీ: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, మిగతా 2 లో

2లో

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం..

ఆర్థిక సాయం వివరాలు ప్రకటించిన పవన్ కల్యాణ్

★ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పవన్ పరిశీలన

★ కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం

★ నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు

★ త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి

విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న

పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలి: భారత్

ఢిల్లీ: పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది. జూన్ 7, 8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు, ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.

అసలేం జరిగింది?

సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస కశ్మీరీలు పాకిస్థాన్ కాన్సులేట్ వద్ద నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పీఓకేలో బంద్ కొనసాగుతుండగా, ముజఫరాబాద్, భీంబర్, మీర్‌పూర్ వంటి ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నాయి.

నేడు విశాఖకు జగన్.. స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

అవరావతి: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ నేడు విశాఖలో పర్యటించనున్నారు. ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. సోమవారం సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

ఢిల్లీ: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు. ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. "నిన్న సాయంత్రం 4:10 గంటలకు ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకున్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు. గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన.. హైదరాబాద్‌లో మొదలైన వాన జోరు

హైదరాబాద్: తెలంగాణలో మంగళ, బుధవారాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

మరోవైపు, హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తీవ్రతకు రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది.

దశాబ్దాల విధానానికి స్వస్తి.. అణుబాంబులను మోహరించిన భారత్!

12 అణ్వస్త్రాలను ప్రయోగానికి సిద్ధంగా ఉంచిన భారత్

ఢిల్లీ: భారతదేశ రక్షణ, అణు ఆయుధ విధానంలో చరిత్రాత్మక మార్పు చోటుచేసుకున్నట్లు సమాచారం. దేశ రక్షణ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా భారత్ ప్రయోగించేందుకు సిద్ధంగా ఉండేలా 12 అణుబాంబులను మోహరించినట్లు అంతర్జాతీయ ఆయుధాల పర్యవేక్షణ సంస్థ 'స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (సిప్రి) తన తాజా నివేదికలో సంచలన విషయాన్ని వెల్లడించింది. దశాబ్దాలుగా అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానాన్ని పక్కనబెట్టి భారత్ ఈ అడుగు వేయడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా శాంతి సమయాల్లో భారత్ తన అణుబాంబులను, వాటిని ప్రయోగించే క్షిపణులు లేదా యుద్ధ విమానాలను వేర్వేరు ప్రాంతాలలో భద్రపరుస్తుంది. కానీ ఇప్పుడు తొలిసారిగా అణుబాంబులను నేరుగా ప్రయోగించే వ్యవస్థలతో అనుసంధానించి, సైనిక స్థావరాల్లో లేదా భూగర్భ క్షిపణి కేంద్రాల్లో యుద్ధానికి సిద్ధంగా ఉంచినట్లు సిప్రి నివేదిక పేర్కొంది. జూన్ 8న విడుదలైన ఈ నివేదిక ప్రకారం.. జనవరి 2026 నాటికి భారతదేశం వద్ద ఉన్న మొత్తం అణు ఆయుధాల సంఖ్య దాదాపు 190కి చేరింది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య కొద్దిగా పెరిగింది. వీటిని భూమి, గగనతలం, సముద్రం.. ఈ మూడు మార్గాల ద్వారా ప్రయోగించేలా భారత్ తన సామర్థ్యాన్ని ఆధునికీకరించుకుంది. ముఖ్యంగా అణు జలాంతర్గాములో ఈ సరికొత్త వ్యూహాత్మక అణుబాంబులను మోహరించి సముద్ర గర్భంలో నిరంతర నిఘా నిర్వహిస్తున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. క్షిపణులను ముందే కంటైనర్లలో సిద్ధంగా ఉంచే సాంకేతికతను భారత్ ఇటీవల అభివృద్ధి చేయడం వల్లే.. శాంతి సమయంలోనూ క్షిపణులతో అణుబాంబులను అనుసంధానించే ఈ విధానం సాధ్యపడిందని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. శత్రువుల నుంచి ముప్పు పొంచి ఉన్నప్పుడు అత్యంత వేగంగా స్పందించేందుకు ఈ వ్యూహం ఉపయోగపడుతుంది. అయితే అణ్వస్త్రాలను మోహరించినప్పటికీ భారత్ తన ప్రాథమిక సూత్రమైన 'నో ఫస్ట్ యూజ్' విధానానికే కట్టుబడి ఉందని నివేదిక స్పష్టం చేసింది. దీని ప్రకారం భారతదేశం ఏ దేశంపైనా మొదటగా అణు దాడి చేయదు. ఒకవేళ శత్రుదేశం భారత్‌పై గానీ, భారత బలగాలపై గానీ అణు దాడికి పాల్పడితే.. దానికి ప్రతీకారంగా మాత్రమే భారత్ తన అణు ఆయుధాలను ప్రయోగిస్తుంది. ఏ దేశంతోనూ ఆయుధాల పోటీ పడకుండా.. కేవలం శత్రువులను నిరోధించేందుకు మాత్రమే పరిమితమైన, అత్యంత ప్రభావవంతమైన అణు సామర్థ్యాన్ని భారత్ కలిగి ఉందని సిప్రి నివేదిక వెల్లడించింది.

అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం నాలుగు రోజులు చర్చపెట్టి వివరిస్తా"

అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం. మా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీతోనే మీకు సమాధానం ఇప్పిస్తా. నాలుగు రోజులు చర్చపెట్టి వివరిస్తా" అని కేసీఆర్, భాజపా నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు. ఆయన సబర్మతీ రివర్‌ఫ్రంట్ కడితే ఆహా.. ఓహో.. అబ్బా అని పొగుడుతారు. కానీ మనకు అవసరమైన మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం అడ్డుకుంటారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కారా? మన అభివృద్ధికి, మన ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎందుకు ప్రయత్నించరు? ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు? ఈ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఇక్కడి ఎంపీలకు లేదా? నగర తాగునీటి అవసరాలకు గోదావరి, సింగూరు జలాలు, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్, మూసీ ప్రక్షాళనలకు అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. 'మున్సిపల్ వార్డు ఎన్నికలకు సైతం మోదీ పేరు చెప్పి ఓట్లు అడుగుతారు. ఇక్కడి మన మోరీలో మురికి తీయాలంటే మోదీ వస్తారా? అందుబాటులో ఉండి పనులు చేసేవారిని, ఇక్కడి సమస్యలు తెలిపిన వారిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి..' అని అన్నారు. 'పదేపదే నేనేం చేశానని అడుగుతున్న వాళ్లు.. ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ పదేళ్లలో, ప్రధాని మోదీ పన్నెండేళ్లలో ఏం చేశారో చెబితే.. గత రెండేళ్లలో నేనేం చేశానో చెబుతా. ఈ అంశంపై అసెంబ్లీలో నాలుగు రోజులు చర్చ పెడతాం. నేనేం చేశానో, ఏం ప్రణాళికలున్నాయో పీఏసీ చైర్మన్ గాంధీతోనే చెప్పిస్తా..' అని చెప్పారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మియాపూర్‌లో దాదాపు రూ.1,675 కోట్ల విలువైన..సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనం సహా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

'రాజకీయాలు, జెండాలు, అజెండాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వివక్ష, వితండవాదం లేకుండా ప్రతిపక్ష పార?టలు ముందుకు రావాలి. 2009 ఎన్నికలకు ఆర్నెల్ల ముందు రాజకీయం చేద్దాం.. అప్పటిదాకా అభివృద్ధికి సహకరించాలి. చేతనైతే కేసీఆర్, కిషన్‌రెడ్డి విలువైన సూచనలివ్వాలే కానీ, అబద్ధాలు, అవినీతి, అహంకారంతో అడ్డుపడొద్దు. మీ చీకటి ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు.

నేను ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రుల్ని కలిసిన ప్రతిసారీ మూడు రోజుల తర్వాత వారిని కలిసి.. పాలల్లో ఉప్పు వేసినట్లు.. పనులు చేస్తే ఆయనకే పేరొస్తదని కిషన్‌రెడ్డి చెడగొడతారు. ఇలాగే అభివృద్ధికి అడ్డం పడితే రాబోయే రోజుల్లో ప్రజలు పుట్టగతుల్లేకుండా తీర్పు ఇస్తారు. మీరు మళ్లీ ఢిల్లీ వెళ్లకుండా చేస్తారు..' అని ముఖ్యమంత్రి అన్నారు.

'ప్రధాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నివసించే ఢిల్లీలో కాలుష్యం సమస్య. ముంబైలో వరదనీరు, ట్రాఫిక్, మురికివాడల సమస్యలు. ఐటీకి పేరెన్నికగన్న బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. ఇంటినుంచి వెళ్తే ఎయిర్‌పోర్టుకు చేరేందుకు ఎంత సమయం పడుతుందో తెలియదు. చెన్నైలో అపార్ట్‌మెంట్లు, కాలనీలు వర్షమొస్తే నీళ్లలోనే. కోల్‌కతాలో బయటకు వెళ్లినవారు ఇంటికి ప్రాణాలతో తిరిగి వస్తారో లేదో తెలియని శాంతిభద్రతల సమస్య. వాటి తీవ్రతను అర్థం చేసుకునే హైదరాబాద్‌కు ఆ దుస్థితి రాకుండా నిపుణుల సూచన మేరకు మూడు కార్పొరేషన్లు చేశాం. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారమయ్యేలా సరిహద్దులు నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు.

నగరంలోని పేదలకు.. సమీపంలోని ప్రభుత్వ భూముల్లో లక్ష ఎల్ఐజీ, ఎంఐజీ గృహాలను నిర్మించేందర్నికు ప్రణాళిక సిద్ధమవుతోంది. మంత్రి పొంగలేటి త్వరలో పథకాన్ని ప్రకటిస్తారు. అందుకు ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుంటున్నాం. మహిళలను కోటీశ్వరులను చేస్తామనే మాటను నిలబెట్టుకుంటున్నాం. మహిళా సంఘాలకు పెట్రోలు బంకులిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ప్రముఖ ఐటీ కంపెనీల మధ్య మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటుచేశాం. అమెజాన్ వెబ్‌సైట్‌లో తమ ఉత్పత్తులను విక్రయించుకునే వసతి కల్పించాం. అన్ని పార్టీల నేతలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి రాజకీయాలు చేద్దాం. నగరానికి వలస వచ్చేవారికి కావాల్సింది విద్య, వైద్య సదుపాయాలే. వాటిని బలోపేతం చేద్దాం" అని సీఎం పిలుపునిచ్చారు.

రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో పాల్గొంటారు. మరుసటి రోజు గురువారం నాడు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు. ఈ సమావేశం ఉదయం 9:15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. అనంతరం ఢిల్లీ నుంచి బయలుదేరి రాత్రి 9.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోంది

హైదరాబాద్: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

హర్ముజ్ జలసంధి వద్ద కుప్పకూలిన అమెరికా హెలికాప్టర్!

ఢిల్లీ: అమెరికా సైన్యానికి చెందిన అపాచీ హెలికాప్టర్ సోమవారం హర్ముజ్ జలసంధి సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని, వారికి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ధృవీకరించారు. న్యూయార్క్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ట్రంప్, "పైలట్లు క్షేమంగా ఉన్నారు, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు" అని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక నివేదికను మంగళవారం విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రపంచం చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన హర్ముజ్ జలసంధి అత్యంత కీలకమైన ప్రాంతం. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ప్రమాదం సంభవించడం గమనార్హం. ఇది శత్రువుల దాడి వల్ల జరిగిందా లేదా సాంకేతిక లోపం కారణంగా కుప్పకూలిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రాంతంలో ఇరాన్ కార్యకలాపాలను నియంత్రించే విధుల్లో భాగంగానే ఈ హెలికాప్టర్ సేవలందిస్తున్నట్లు తెలుస్తోంది.

ధాన్యం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారు

హైదరాబాద్: ధాన్యం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. '10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక మోసం చేసింది. బోనస్‌ను సన్న ధాన్యానికే పరిమితం చేశారు. అదీ ఒక్క సీజన్‌కే. గతేడాది, ఈ సారి యాసంగిలో సన్నాలు అమ్మిన రైతులకు బోనస్ ఇవ్వలేదు. తెలంగాణలో 52 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు కేంద్రం, రాష్ట్రం మధ్య ఒప్పందం జరిగినా.. సీఎం రైతుల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. కేంద్రం మొత్తం పంట సేకరిస్తే ఆ వడ్లను ఏం చేయాలి? ఆ డబ్బు ప్రజలదే కదా? పార్టీలు మారడంలో, అవినీతి-అక్రమాల ఆరోపణల్లో, పదవులు తెచ్చుకోవడంలో రేవంత్‌రెడ్డి సమర్థుడు. ఆ కోణంలోనే ఆయన సీఎం పదవి కూడా తెచ్చుకున్నారు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం భవిష్యత్ క్రిటికల్ మినరళ్లపైనే ఆధారపడి ఉందని.. దేశ భద్రత, పారిశ్రామిక అభివృద్ధికి మోదీ ప్రభుత్వం భారీ ప్రణాళికలు రూపొందిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. క్రిటికల్ మినరళ్ల నుంచి కోల్ గ్యాసిఫికేషన్ వరకు దేశాన్ని 'మినరల్ పవర్'గా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. 2014 నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ సాధించిన విజయాలు, సంస్కరణలపై ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాలకు ఖర్చుచేయాల్సిన డీఎంఎఫ్ నిధుల్ని గత భారాస, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు దారి మళ్లించి ఇతర అవసరాలకు ఖర్చు చేశాయని ఆక్షేపించారు. గత ప్రభుత్వం సిద్దిపేట జిల్లాకు నిధుల్ని తీసుకెళితే.. ప్రస్తుత సీఎం.. ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ కోసం ఖర్చుచేశారని, సింగరేణి నిధుల్ని స్కూళ్లకు వెచ్చిస్తున్నారని విమర్శించారు. 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది భాజపా ప్రభుత్వమేనన్నారు. సింగరేణి ఉద్యోగులు చెల్లిస్తున్న ఆదాయపు పన్ను మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయాలని.. లేదంటే తాము అధికారంలోకి వచ్చాక చేస్తామని ప్రకటించారు. "20వ శతాబ్దం ఆయిల్ ఎకానమీదైతే, 21వ శతాబ్దం క్రిటికల్ మినరల్స్ ఎకానమీది. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌పై యుద్ధంలో మనం క్రిటికల్ మినరళ్లను వాడాం. విషయం తెలిసిన ఒక దేశం భారత్‌కు క్రిటికల్ మినరళ్ల సరఫరా నిలిపేసింది. ఇప్పటి వరకు 93 శాతం దిగుమతి చేసుకుంటుండగా.. తాజా పరిణామాల నేపథ్యంలో గనుల శాఖ ద్వారా ఆ పరిస్థితిని మార్చబోతున్నాం. అర్జెంటీనాలో ఐదు క్రిటికల్ మినరల్ బ్లాక్‌లను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల భాగస్వామ్య సంస్థ 'కాబిల్' సొంతం చేసుకుంది. త్వరలో ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆస్ట్రేలియా, అమెరికాలతోనూ ఈ ఖనిజం కోసం చర్చలు జరుపుతున్నాం. దేశంలోనూ అన్వేషణ వేగవంతం చేశాం. గుజరాత్, మహారాష్ట్ర, ఏపీ, ఒడిశాలలో క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేస్తాం. యూపీఏ హయాంలో బొగ్గు, గనుల కేటాయింపులో రూ.1.8 లక్షల కోట్ల కుంభకోణ

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసే దళారులను నమ్మొద్దు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు

భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, ఇళ్ల మంజూరు పేరుతో ప్రజలను మోసం చేసే దళారులను నమ్మి ఎవరూ డబ్బులు చెల్లించవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగానే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులను నమ్మరాదని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని విజయ్ నాయుడు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడే పుట్టపాగ మహేంద్రనాథ్ శత జయంతి ఉత్సవాలు

జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఉత్సవాలు

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ :మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ శత జయంతి ఉత్సవాలను నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో జూన్ 10వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పుట్టపాగ మహేంద్రనాథ్ శత జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ పుట్టపాగ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, ఎమ్మెల్సీ కుచుకుల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి. హాజరవుతారని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి.ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సి.ఖాసీమ్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలందించిన ప్రముఖ వృద్ధలు, పౌరులు, సామాజిక సేవకులు, వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులను పుట్టపాగ మహేంద్రనాథ్ స్మారకార్థం ఘనంగా సన్మానించి గౌరవించనున్నట్లు వివరించారు. ఈ శతాబ్ది ఉత్సవాలకు మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు. అయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహేందర్ నాథ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పుట్టపాగ శ్రీనివాస్ కోరారు.

ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం - గ్రామ అభివృద్ధే నా ధేయం

-సీజనల్ వ్యాధులపట్ల ముందస్తు చర్యలు చేపడతాం

-భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హిరలాల్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 9 : రానున్న వర్షాకాలమును దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కలిపిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామం లో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించాకుండా గ్రామ వీధుల్లో, సైడ్ డ్రైనేజిలో మురుగు నీరు లేకుండా చర్యలు చేపట్టాలని , దీనికి ప్రజలు కూడా తమ వాంతు భాద్యతయుతంగా మేలగాలని పాలక వర్గ సమావేశం లో సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు.” ప్రజల ఆరోగ్యమే లక్ష్యం – గ్రామ అభివృద్ధే మా ధేయంగా “ పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ , ఉప సర్పంచ్ భిక్కులాల్ , వార్డ్ సభ్యులు వీ.గాంధీ , సంధ్య , భూలి , మహేష్ , దేవి , జ్యోతి , అంకి , పంచాయతి సిబ్బంది రాందాస్ , హేంచంద్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి పట్టణం - వేశ్యకాంతుల చెరువు -‘

లోకల్ గైడ్’ సత్తుపల్లి’) సత్తుపల్లి పట్టణం, వేశ్యకాంతుల చెరువు ప్రాంతం లో సర్వే చేసి ప్రభుత్వ భూమి ని గుర్తించాలి అని సత్తుపల్లి వీ=నా రెవిన్యూ అధికారులను ఆదేశించిన.... తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యుద్ద ప్రాతిపదికన సర్వే చెయ్యాలి అని, ప్రభుత్వ భూమి ని గుర్తించి అట్టి భూములను

ఈ కాంగ్రెస్ ప్రభుత్వంభూమి లేని పేద ప్రజలకు అందించే దిశగా సత్తుపల్లి నియోజకవర్గం మీూా రాగమయిగారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని తెలియజేసారు.... ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, రైతులు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల ఎంట్రీ

-జోగులాంబ గద్వాల జిల్లా మీదుగా ప్రవేశం..మరో రెండు, మూడు రోజులలో తెలంగాణ అంతటా విస్తరణ

-వారం రోజుల పాటు వర్షాల జోరు..పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్

హైదరాబాద్, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. జూన్ 4న కేరళ తీరాన్ని తాకిన రుతుపవనాలు సోమవారం మృగశిర కార్తె రోజున జోగులాంబ గద్వాల జిల్లా మీదుగా తెలంగాణలోకి అడుగుపెట్టడం విశేషంగా మారింది. వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే మృగశిర కార్తె రోజునే రుతుపవనాలు రాష్ట్రంలోకి రావడం రైతాంగంలో ఆనందాన్ని నింపుతోంది. వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన వివరాల ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు సుమారు ఎనిమిది రోజుల ఆలస్యంగా తెలంగాణలోకి ప్రవేశించాయి. అయితే ప్రస్తుతం ఏర్పడిన అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రెండు నుంచి మూడు రోజులలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా ఎండల తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు ఉపశమనం లభిస్తోంది. ముఖ్యంగా దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తుండటంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలు ఉన్నందున ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రుతుపవనాల రాకతో వ్యవసాయ కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. చెరువులు, కుంటలు, జలాశయాలకు నీటి ప్రవాహం పెరిగే అవకాశముండటంతో సాగునీటి పరిస్థితులు కూడా మెరుగుపడనున్నాయి. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాలు అప్రమత్తమయ్యాయి. లోతట్టు ప్రాంతాలలో నీటిమునిగే పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాయి. విద్యుత్, రహదారులు, తాగునీటి సరఫరా వంటి కీలక సేవలకు అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రుతుపవనాల పూర్తి స్థాయి విస్తరణతో తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌కు శుభారంభం కానుందని, రాబోయే రోజులలో వర్షాల పరిమాణం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రైతాంగం, ప్రజలు అధికారిక వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

ఐఐఐటీ జంక్షన్, డీఎల్ఎఫ్ కారిడార్ అభివృద్ధి పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ..ఏం రమేష్

-మూడు నెలల పాటు ప్రత్యేక ట్రాఫిక్ అడ్వైజరీ అమలు, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచన-నిర్ణీత గడువలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

సైబరాబాద్, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి పరిధిలోని ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి డీఎల్ఎఫ్ జంక్షన్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం, రహదారి విస్తరణ పనుల పురోగతిని సమీక్షించారు. శేరిలింగంపల్లి ఏడీసీపీ హనుమంతరావు, సిఎంసి అధికారులతో కలిసి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు ట్రాఫిక్ నిర్వహణ, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, భద్రతా చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..నిర్మాణ పనుల నేపథ్యంలో రాబోయే మూడు నెలల పాటు ప్రత్యేక ట్రాఫిక్ అడ్వైజరీ అమలు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను సులభతరం చేసే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం గచ్చిబౌలి, డీఎల్ఎఫ్ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని సీపీ పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ సురేష్, సిఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట..

బోయిని అనూష మహేష్ యాదవ్

-రాష్ట్రానికి వేల కోట్ల రహదారి, హైవే ప్రాజెక్టులు మంజూరు చేసిన కేంద్రం

-కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి..బోయిన మహేష్ యాదవ్

హైదరాబాద్, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిందని హఫీజ్‌పేట్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 435.29 కిలోమీటర్ల రాష్ట్ర రహదారుల అభివృద్ధికి సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ ఐఎఫ్) కింద సుమారు రూ.850 కోట్లకు పైగా నిధులను మంజూరు చేసిందని తెలిపారు. అలాగే నల్గొండ జిల్లాలోని జాతీయ రహదారి-565 బైపాస్ నిర్మాణానికి రూ.516 కోట్ల వ్యయంతో అనుమతి లభించిందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 190 కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.7,600 కోట్ల వ్యయంతో ఆమోదముద్ర వేసిందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి కూడా దోహదపడతాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు ఏవి చేపట్టిందో వివరించాలని బోయిని అనూష మహేష్ యాదవ్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం సహకరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

131 డివిజన్ మాణిక్య నగర్‌లో వి ఎం ఎస్ హంటర్ షూటోకన్ కరాటే అసోసియేషన్ వారి ఆహ్వానం

మేరకు నిర్వహించిన కరాటే ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జాలిగం రాకేష్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ జూన్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)131 డివిజన్ మాణిక్య నగర్‌లో వి ఎం ఎస్ హంటర్ షూటోకన్ కరాటే అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన కరాటే ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జాలిగం రాకేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరాటే శిక్షణ కేంద్రం యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. క్రీడలు మరియు మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కాలనీ సభ్యులు,సంస్థ ప్రతినిధులు, శిక్షకులు, క్రీడాకారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.జాలిగం రాకేష్ ఉద్యమకారులు/బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్

పాపిరెడ్డి కాలనీ ప్రాంతాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలి

-హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించిన

-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన..రవి యాదవ్

-బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాలనీ వాసులు

శేరిలింగంపల్లి, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, ఆర్‌జీకే కాలనీ, సురభి కాలనీ, ఆరంభ్ టౌన్‌షిప్ ప్రాంతాలకు వెంటనే ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకుడు మరబోయిన రవి యాదవ్ స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ..ఆయా ప్రాంతాలలో వేలాది మంది ప్రజలు నివాసం ఉంటున్నప్పటికీ సరైన ప్రజా రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగాలకు వెళ్లే కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ప్రయాణ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ, ప్రైవేట్ ఉద్యోగాలలో పనిచేసే కార్మికులు తమ సంపాదనలో గణనీయమైన భాగాన్ని ప్రయాణ ఖర్చులకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్సు సర్వీసులను ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, బస్సు సౌకర్యం కోసం బీఆర్ఎస్ పార్టీ వెనుకడుగు వేయదని రవి యాదవ్ స్పష్టం చేశారు.

గండిగూడెం చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

కాలుష్య జలాల నివారణకు ప్రత్యేక కాలువ నిర్మాణం..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పఠాన్ చేరు, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం చెరువును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గండిగూడెం చెరువులో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులోకి పరిశ్రమల నుంచి కాలుష్యకారక జలాలు చేరకుండా ప్రత్యేక కాలువను నిర్మించనున్నట్లు వెల్లడించారు. కాలుష్య జలాలను చెరువులోకి ప్రవహించకుండా మళ్లించి బయటకు పంపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖాజిపల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చెరువు అలుగు ఎత్తు పెరగడం వల్ల సమీపంలోని ఖాజిపల్లి ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో చెరువులో నీటిమట్టం పెరగడంతో ఇళ్లలోకి నీరు చేరుతున్నట్లు స్థానికులు ఇటీవల తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అలుగును పూర్వస్థితికి తీసుకురావడంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా పరిశ్రమలు కాలుష్య జలాలను వదలకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గండిగూడెం చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, రాజు, గణేష్, నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు

-డీజీపీ ఆనంద్‌కు శాలువాతో సత్కారం..పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు

-రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ సేవలు ప్రశంసనీయం..మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, జూన్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ జితేందర్ ఆనంద్ అఖ శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, ఆయన తనయుడు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం. రవికుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రత కల్పించడం, నేర నియంత్రణలో పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వారు ప్రశంసించారు. ప్రజల రక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు వ్యవస్థ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు కీలకమని, ఆ దిశగా తెలంగాణ పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని అన్నారు. ప్రజలలో భద్రతా భావన పెంపొందించడంలో డీజీపీ నాయకత్వం ప్రశంసనీయమని తెలిపారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర పోలీసు శాఖ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. యువతలో చట్టాల పట్ల అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాల నియంత్రణ, మహిళల భద్రత వంటి అంశాలలో తెలంగాణ పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. రాష్ట్రాభివృద్ధి, ప్రజా భద్రత, సామాజిక బాధ్యతలపై పలువురు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు డీజీపీ ఆనంద్‌కు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు..సీఎం రేవంత్ రెడ్డి

-మెట్రో విస్తరణ, అంతర్జాతీయ బస్ టెర్మినల్, లక్ష గృహాల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

సైబరాబాద్, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న ఆరు ప్రధాన మహానగరాలలో హైదరాబాద్ ఒకటని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మియాపూర్‌లో నిర్వహించిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై, కలకత్తా నగరాలు ఎదుర్కొంటున్న కాలుష్యం, ట్రాఫిక్, ముంపు సమస్యలు హైదరాబాద్‌లో తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నగర విస్తరణ దృష్ట్యా హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించామని, పోలీస్-మున్సిపల్ శాఖల సమన్వయానికి అనుగుణంగా పరిపాలనా సరిహద్దులు రూపొందించామని చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, పాఠశాల నుంచి ఇంటర్ వరకు అల్పాహార పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మహానగరంలో లక్ష ఎల్ఐజి, ఏంఐజి గృహాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు ఇందిరా మహిళా శక్తి ద్వారా 150 వాణిజ్య స్టాల్స్ కేటాయించామని చెప్పారు. మహిళలను పెట్రోల్ బంకుల యజమానులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మెట్రో రెండో దశ విస్తరణ పనులు చేపడుతున్నామని, గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్ నిర్మాణానికి మూడు నెలల్లో పనులు ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర నిధుల సాధనలో బీజేపీ ఎంపీలు మరింత చొరవ చూపాలని సూచించిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, కేంద్రంలోని బీజేపీ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. రాబోయే 24 నెలలు పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలకే అంకితం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో 'తల్లి పేరిట ఒక మొక్క' కార్యక్రమం ఘనంగా నిర్వహణ

-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : గీతం ఉన్నతాధికారులు



పఠాన్ చేరు, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'తల్లి పేరిట ఒక మొక్క' (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమంలో భాగంగా, హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మంగళవారం విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ చొరవ పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, జీవావరణ స్పృహను పెంపొందించే లక్ష్యంతో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, వివిధ స్కూళ్ల అధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ తల్లుల గౌరవార్థం మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉన్నతాధికారులు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో, జీవవైవిధ్యాన్ని కాపాడడంలో, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. తల్లి ప్రేమ, ప్రకృతి పరిరక్షణ అనే రెండు గొప్ప విలువలను కలగలిపిన ఈ కార్యక్రమం, పచ్చని భవిష్యత్తు నిర్మాణానికి గీతం విశ్వవిద్యాలయం కట్టుబాటును మరోసారి చాటిచెప్పింది. సుస్థిరత, సామాజిక బాధ్యత, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేందుకు గీతం హైదరాబాద్ నిరంతరం కృషి చేస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ప్రకృతి పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందించడంతో పాటు దేశ నిర్మాణంలో సానుకూల భాగస్వామ్యానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

భగవాన్ దాస్ పోరాటంతోనే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ

బీఆర్ జయంతి వేడుకలో వరంగల్ ఎంపీ కడియం కావ్య

కోచ్ ఫ్యాక్టరీకి భగవాన్ దాస్ పేరు పెట్టాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,బీఆర్ భగవాన్ దాస్ పోరాటంతోనే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమ రూపం సంతరించుకుని నేడు నిజం కాబోతున్నదని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సీనియర్ కమ్యూనిస్టు యోధుడు, కార్మిక నాయకులు బీఆర్ భగవాన్ దాస్ 96వ జయంతి వేడుకలు హనుమకొండ అశోక జంక్షన్ లోని బీఆర్ భగవాన్ దాస్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితరులు బీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ భగవాన్ దాస్ పోరాటంతోనే కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమై నేడు పూర్తి కాబోతున్నదని, తద్వారా ఈ ప్రాంతంలో వేలాది మంది యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందనున్నాయని అన్నారు. అలాగే వరంగల్ కు తాగు నీరు, సాగునీటి కోసం బీఆర్ భగవాన్ దాస్ పోరాడాలని, భూ పోరాటాలు నిర్వహించి పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారని అన్నారు. తన జీవిత కాలం బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన భగవాన్ దాస్ రాష్ట్ర స్థాయిలో సిపిఐకి పేరు తీసుకు వచ్చారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ ఎప్పుడూ మిత్ర పక్షాలుగా కొనసాగుతూ రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కలిసి ముందుకు సాగుతున్నాయని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి భగవాన్ దాస్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన పోరాటంతోనే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని అన్నారు. బీఆర్ ఆశయాలకు అనుగుణంగా మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. భగవాన్ దాస్ చూపిన బాటలో కమ్యూనిస్టు కార్యకర్తలుగా ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, భగవాన్ దాస్ కుమారులు డాక్టర్ బి. రాజ్ సిద్ధార్థ, బీఆర్ లెనిన్, బిఆర్ఎస్ నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, ఆవోపా జిల్లా అధ్యక్షులు డి. ఈశ్వరయ్య, జర్నలిస్టు సంఘాల నాయకులు తోట సుధాకర్, కేకే, పి. అశోక్, గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను,సిపిఐ జిల్లా నాయకులు మునిగాల భిక్షపతి, నేదునూరి రాజమౌళి, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, బికేఎంయూ జాతీయ నాయకులు మోతె దిగారెడ్డి, నాయకులు గుండె బద్రి, కండె నర్సయ్య, మాలోతు శంకర్ నాయక్, ఎం. స్వామి చరణ్, రవీందర్,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ వర్సిటీ పీజీ పరీక్షలు ప్రారంభం

హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్(లోకల్ గైడ్ న్యూస్):కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ కళాశాలలలో ఎం.ఏ., ఎం.కామ్., ఎం.ఎస్సి. నాలుగవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతున్న పరీక్షల నిర్వహణను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పరిశీలించారు.పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు నిరంతర విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పరీక్ష సమయానికి అర్ధగంట ముందుగా కళాశాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు ఈనెల 19వ తేదీ వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పొలంపల్లి చెరువులో అనుమతుల ముసుగులో మట్టి మాఫియా

పర్మిషన్లు పొందిన రైతుల నుండి ట్రిప్పుకు భారీగా వసూళ్లు

అధికారుల పర్యవేక్షణ లేక అక్రమ దందాకు రెక్కలు..!

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 9 : సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీలో ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి అనుమతులను అడ్డుపెట్టుకుని కొందరు మట్టి దందాదారులు యథేచ్ఛగా త్రవ్వకాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంబంధం లేని వ్యక్తులకు పర్మిషన్లు ఇచ్చి మట్టి దందాలకు ఏ విధంగా అనుమతులు ఇస్తున్నారు తెలియాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గూగులోత్ బాబురావు అనే వ్యక్తికి ఏ విధంగా అధికారులు పర్మిషన్ ఇచ్చారోతెలియాల్సి ఉంది. అలాగే పరిమిషన్లు తెచ్చుకున్న రైతులు ఒక్కో ట్రిప్పుకు ఎనిమిది వందల రూపాయల చొప్పున వారికి ఇస్తూ తీవ్రమైన నష్టాన్ని మూటగట్టుకుంటున్నారు.ఒక ప్రాంతానికి, ఒక పరిమితికి మాత్రమే ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి భారీ స్థాయిలో మట్టి తరలింపు జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ఫీటు నుంచి రెండు ఫీట్ల వరకు లోతు తీయాల్సి ఉండగా చెరువులో తమ ఇష్టానుసారంగా బావులను తలపించే విధంగా త్రవ్వకాలను జరుపుతూ నిబంధనలకు విరుద్ధంగా మట్టి దందాలు జోరుగా కొనసాగిస్తూ ట్రిప్పుకు 600 నుంచి 800 రూపాయలు వసూలు చేస్తున్నారు.మట్టి తవ్వకాల పేరుతో బావులను తలపించే విధంగా లోతుగా తవ్వేస్తుండటంతో భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్రవ్వకాలు పూర్తయిన తర్వాత వర్షాకాలంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెబుతున్నారు.అనుమతులు జారీ చేసే సమయంలో కఠిన నిబంధనలు విధిస్తున్న అధికారులు, వాటి అమలును పరిశీలించడంలో మాత్రం విఫలంమౌతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో తనిఖీలు లేకపోవడంతో అక్రమ మట్టి దందా మరింతగా విస్తరిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి తరలింపులో ప్రభుత్వానికి రావాల్సిన ఆదయానికి గండి పడుతుండగా, కొందరు దందాదారులు మాత్రమే వేల రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ మట్టి త్రావ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఖమ్మం కార్పొరేషన్ 46వ డివిజన్ నివాసితులు

లోకల్ గైడ్ ' ఖమ్మంచిట్టిప్రోలు కేశవులు లక్ష్మం ప్రసాద్‌పార్థివ దేహాలకు నివాళులర్పించినజిల్లా నాయకులు తోటరామారావఖమ్మం: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ సారధి నగర్, జూబ్లీ పుర స్థిర నివాసితులు చిట్టిప్రోలు కేశవులు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి లక్ష్మం ప్రసాద్ ఆటో డ్రైవర్‌అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అధికంగా ఉన్న ఎండ తాపానికి గురై మృతి చెందారు. సమాచారం అందుకున్న జిల్లా దీ=ా నాయకులు తోట రామారావులి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి మృతుల పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం రోజువారి ఆటో సంపాదనతో జీవనం సాగిస్తున్న పేద కుటుంబం ఆటో డ్రైవర్ లక్ష్మం ప్రసాద్ కుటుంబానికి మానవీయ దృక్పథంతో దహన సంస్కరణ నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారుఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, చింటూ, వేల్పుల శ్రీను,ాజ శ్రీనుశ్రీనాథ్, సాయిరాం,నరసయ్య, రాము,వేణు, నవీన్, శేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి...

లోకల్ గైడ్' ఖమ్మం:12 ఏళ్ల బాలిక అత్యాచారం ఘటనపై ఖమ్మం జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ ఎండి ఖమర్ విచారకరం.ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారం ఘటనపై. ఖమ్మం జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ ఎండి ఖమర్ విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు చైతన్య వంతమైన సమాజం ఉన్న ఖమ్మంలో జరగడం బాధాకరమని ఆయన అన్నారు. బాధిత బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసి ఆదుకోవాలని, నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత ప్రభుత్వం కర్తవ్యంగా ఉండాలని సూచించారు.

ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

- మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

- 14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం.. 24వేల పైచిలుకు దరఖాస్తులు

పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

- భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

- ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి) గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

- నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ ర

పూరి గుడిసె లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి (లోకల్ గైడ్) జూన్ 9జిల్లాలో ఒక్క పూరిగుడిసె కూడా లేకుండా పూరిగుడిసెలు లేని జిల్లాగా" కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. రామారెడ్డి మండలంలోని వడ్డెర కాలనీ సందర్శించి పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల పరిధిలో పర్యటించిన సందర్భంగా పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, గృహ సౌకర్యం లేని అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పూరి గుడిసెలో ఉన్నవారిని గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని, పేమెంట్ సమస్యలు తలెత్తితే ఏపీఎం ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు.నిజమైన లబ్ధిదారులను గే ఎలాంటి పొరపాట్లు జరగకుండా గ్రామస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జూ౯ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, తాసిల్దార్ ఉమలత, ఎంపీడీవో నాగేశ్వర్, సర్పంచ్ బండి ప్రవీణ్,, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 9 : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాల పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సింగరేణి మండల ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలిపారు.రెండు నుంచి ఐదు నెలల వ్యవధిలో నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాల్లో గిరిజన యువతీ యువకులు పాల్గొని ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు .ఈ శిక్షణ కాలంలో ఉచిత భోజనం , వసతి , యూనిఫాం , స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేయనున్నట్లు తెలిపారు . ఇల్లందులోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో కూడా ఈ శిక్షణ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని , శిక్షణ పొందే అభ్యర్థులకు వసతి , భోజనం , ఇతర సౌకర్యాలను గిరిజన అభివృద్ధి సంస్థే కల్పిస్తుందని పేర్కొన్నారు . ఆసక్తి గల సింగరేణి మండలం గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ కోరారు.

వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజలపై బండ భారం మోపడం బీజేపీ ప్రభుత్వ అసమర్థతే.

ఖాళీ గ్యాస్ సిలిండర్ ల తో పి ఓ డబ్ల్యూ– (ప్రగతిశీల మహిళా సంఘం) నిరసన.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 9. (లోకల్ గైడ్). కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం సామాన్యులపై ధరల భారాన్ని, మరోవైపు పన్నుల భారాన్ని మోపి జేబులు కొల్లగొడుతుందని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక దపాలగా పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని నార్కట్ పల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఖాళీ సిలిండర్ల తో పి.ఓ.డబ్ల్యూ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ.. గృహ వినియోగ యల్.పీ.జీ సిలిండర్లపై రూ.29, రూ.,లు పెంచడం పేదల జీవితాలపై ఆర్థిక దాడి చేయడమేనని అన్నారు. యుద్దాల పేరుతో నిత్యావసర ధరలు పెంచుకుంటూ పొతే, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితి కుదేలవుతుందని మండిపడ్డారు.సామ్రాజ్యవాద, పెట్టుబడి దేశాలు ప్రపంచ మార్కెట్ విస్తరణ కోసం, అయిల్ నిక్షేపాలు, కనిజ, సహజ వనరుల దోపిడి కోసం చిన్నదేశాలపై అత్యంత క్రూరంగా వైమానిక దాడులు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం చేస్తుంటే భారత ప్రధాని యుద్దాల నివారణపై నోరువిప్పక పోవడం అసమర్థతకు నిదర్శనం అన్నారు. సామ్రాజ్య వాద దేశాల మధ్య యుద్దాల ప్రభావం ఆర్థిక వ్యవస్థను విద్వాంసం చేస్తుందని, పకృతి సహజ వనరులను కోల్పోతామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పన్నెండేళ్లలో ఇప్పటికే అనేకసార్లు గ్యాస్, ఆయిల్ ధరలు పెంచిందని మండిపడ్డారు. మళ్ళీ వినియోగదారులపై అధికంగా గ్యాస్ ధరలు పెంచుతున్నారని అన్నారు. దేశ ప్రజలపై అధిక భారాలను మోపాలనే మోడీ ప్రభుత్వ ఆలోచనను వెనక్కి తీసుకొని పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు. హిందువుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి దేశంలో ఉన్నా 80%మంది హిందువులను లూటి చేస్తుందని అన్నారు.దేశభక్తి అంటే ప్రజల ఆస్తులను లూటి చేయడం కాదని, ప్రజల ఆర్థిక అభివృద్ధిని సాధించడం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ తోడుసు జయలక్ష్మి, చిరమెని చంద్రకళ, మట్టిపెల్లి యాదమ్మ, మీడిదొడ్డి సోవమ్మా, మీడిదొడ్డి సునీత, పజ్జూరు పద్మ, కొప్పుల రజిత, చింతల అనిత, షేక్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

సాగంటి మంజులను అభినందించిన ఏపీ మంత్రి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):ఈ నెల 6,7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో శ్రీ శ్రీ కళావేదిక, చైతన్య సారస్వత పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో హనుమకొండకు చెందిన ప్రముఖ విద్యా వేత్త, సామాజిక వేత్త, కవయిత్రి, చిత్రకారిణి ఐన డాక్టర్ మంజుల సాగంటి తనదైన శైలీ లో తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని,అమ్మ భాషైనా తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇవ్వాలని స్వయంగా రాసి కవితా గానం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ, టూరిజం ఉ సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వి సి చైతన్య రాజు చేతుల మీదుగా సన్మానం తో మంత్రి నుండి పలు ప్రశంసలు అందుకున్నారు...ఈ కార్యక్రమం లో సంస్థ జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు..

నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన నరేంద్రమోడీ ప్రధానికి నందునామాజీ శుభాభినందలు



నారాయణపేట జూన్ 9(లోకల్ గైడ్ న్యూస్):భారతదేశ ప్రధానిగా 4,398 రోజులు కొనసాగిన జవహర్ లాల్ నెహ్రూ రికార్డును నేడు బుధవారం ప్రస్తుత బిజెపి ప్రధాని నరేంద్రమోడీ 4,399 రోజుల ప్రధానిగా ఇంకా కొనసాగనున్న ప్రధానిగా బద్దలు కొట్టారు.రెండు పూర్తి మెజారిటీ ప్రభుత్వాలను నెహ్రూ తొలి కాంగ్రెస్ నేతగా మే 13 1952 నుంచి మే 27 1964 వరకు ప్రధానిగా 4,398 రోజులు ప్రధానిగా ఉన్నారు.అయితే కాంగ్రెసేతర బిజెపి నేత ప్రధాని నరేంద్రమోడీ మే 26,2014 నుంచి ప్రధానిగా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటన విడుదల చేస్తూ అప్రతిహతంగా మూడు సార్లు దేశ ప్రధానిగా కొనసాగుతూ చరిత్ర సృష్టించారని అన్నారు.ఈ మైలు రాయిని ఎవరు దాటే అవకాశం లేదని అన్నారు.చరిత్ర సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన శుభాభివందనాలు తెలిపారు.ఇంతటి నేతకు దేశ అభివృద్ధి కోసం దేశ ప్రజలు మరింత అండగా నిలవాలని కోరారు.

విత్తనాలు కోనేటప్పుడు ప్రతి రైతు రసీదు తీసుకోవాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్

నారాయణపేట జూన్ 9(లోకల్ గైడ్ న్యూస్):విత్తనాలు కొన్న ప్రతి రైతు తప్పకుండా రసీదు తీసుకోవాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ లక్ష్మీపతి గౌడ్ సూచించారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం షేర్నపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించ డం జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరై గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించు కొని, పంటల బీమా చేయిం చి, నష్టాలను అధిగమించ వచ్చని తెలిపారు. నిత్యవస ర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపర చుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని అన్నారు. వ్యవసాయం అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు, ఇది ఒక సంస్కృతి, జీవన విధానం. మనకు కావాల్సిన ఆహారా న్ని అందించేది వ్యవసాయ మేఅన్నారు.బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయ స్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండి మంచి రక్షణ విద్యావకాశాలు కల్పి స్తే, వారి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండా లి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ట్రోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవ చ్చు అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ అనురాధ, పంచాయితీ కార్యదర్శి శైలజ అనురాధ ,కానిస్టేబుల్ శ్యామప్ప,అంగన్వాడీ టీచర్ భాగ్యరేఖ,వార్డ్ మెంబెర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అసంపూర్తి రోదును వెంటనే పూర్తి చేయాలనీ మాస్ లైన్ ఆందోళన బాట- బి. రాము

నారాయణపేట జూన్ 9(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట్నియోజకవర్గం లోని అప్పక్ పల్లి కోటకొండ,కోయిల్ కొండ అసంపూర్తి రోదును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపడుతున్నట్లు సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము,డివిజన్ కార్యదర్శి కాశినాథ్ తెలిపారు.మంగళవారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతునారాయణపేట జిల్లా కేంద్రం నుండి మహబూబ్నగర్ జిల్లా కేంద్రాని కలిపే ప్రధానమైన రెండు వరుసల రోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. కొడంగల్ నియోజక వర్గం రోడ్డు పనులన్నీ వెంట వెంటనే పూర్తవుతాయి. కానీ నారాయణపేట నియోజక వర్గ రోడ్డు ఎందుకు అసంపూ ర్తిగా మిగులుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. నారాయణపేట కొడంగల్ రెండు నియోజకవర్గాలు రెండు కళ్ళలాగా నాకు ఉంటాయి అని పిసిసి అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి ఎన్నికల సభలో మాట్లాడారనీ గుర్తు చేశారు. కొడంగల్ రోడ్డు మాత్రమే పూర్తి అవుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలో పని చేస్తే బిల్లులు తొందరగా వస్తాయని కాంట్రాక్టర్లు అక్కడి రోడ్లనే పూర్తి చేస్తున్నారు. నారాయణపేట నియోజకవర్గ రోడ్లను కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదన్నారు. అసంపూర్తిగా పనులు చేశారు. అప్పకుపల్లి నుండి కోటకొండ మధ్యలో నాలుగు కిలోమీటర్లు, కోటకొండ గ్రామంలో రెండు కిలోమీటర్లు, కోటకొండ కోయిలకొండ మధ్యలో ఆరు కిలోమీటర్లు రోడ్డును పూర్తి చేయాల్సి ఉందన్నారు. అధికారులకు, ప్రజాప్రతిని ధులకు ఎన్నిసార్లు విన్న వించినా చలనం లేదని అన్నారు. దీంతో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఉదయం 9 గంటలకు కోటకొండ భగత్ సింగ్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కు చేరుకుంటుందన్నారు. 16న నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో రాస్తారోకో, 17న ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని పై మూడు రోజుల అప్పక్ పల్లి, కోటకొండ, కోయిలకొండ రోడ్డు సాధన ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి యాద గిరి, మండల కార్యదర్శి బి నరసింహ, గ్రామ కార్యదర్శి హాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, రైతు సంఘం జిల్లా నాయకులు బాలకృష్ణ, టియుసిఐ జిల్లా నాయకులు ఎదురింటి నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్ రాములు, పి వై ఎల్ నాయ కులు సలీం,మంగలి హనుమంతు, నారాయ ణపేట టౌన్ నాయకులు నజీర్ అహ్మద్, హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

12 ఏళ్ల బాలికపై అత్యాచారం

లోకల్ గైడ్, ఖమ్మంఖమ్మం లో 12ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి బిల్డింగ్ పైనుండి తోసేసిన ఘటన తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ వెంటనే ఫోన్ చేసి బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు ఖమ్మం లో ఒకదాని తర్వాత ఒక ఘటన జరగడం ఖమ్మం లో ప్రజలు భయందోళనకు గురువుతున్నారు ఆడపిల్లలను రక్షించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది ది=నా అధికారరం లో వున్నప్పుడు ఆడపిల్లలను కళ్ళలో పెట్టి కాపాడుకున్నాం అన్నారు కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపిల్లలు సామాన్యులు స్వేచ్ఛ గా బ్రతికే పరిస్థితి కన్పించడం లేదని అన్నారు కచ్చితంగా ఆ పాపం కి ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ వారి తరుపున కొట్లాడుతుంది అన్నారు

స్ట్రోక్‌తో మృతి చెందిన ఎస్.సురేందర్ బాబుకు ఘన నివాళులు

-విషాదంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు

-సేవాభావం, స్నేహశీలతతో అందరి మన్ననలు పొందిన వ్యక్తి

శేరిలింగంపల్లి, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి నగర్ కు చెందిన ఎస్.సురేందర్ బాబు స్ట్రోక్‌కు గురై అకాల మరణం వార్త కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. మంగళవారం 2026 జూన్ 9 సాయత్రం ఆయనకు పలువురు ప్రముఖులు, సన్నిహితులు, స్థానికులు ఘనంగా నివాళు లర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనై, ఇంత త్వరగా మమ్మల్ని విడిచి వెళ్లిపోతారని ఎన్నడూ ఊహించలేదు. మీ లేని లోటు ఎప్పటికీ తీరనిది. మీ ప్రేమ, ఆప్యాయతలు, జ్ఞాపకాలు మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్.సురేందర్ బాబు సేవాభావం, స్నేహశీలత, అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావాన్ని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమాజంలో ఆయన కలిగి ఉన్న మంచి పేరు, అందరికీ సహాయం చేసే గుణం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. అశ్రునయనాలతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు ఆయనకు అంతిమ నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. సురేందర్ బాబు మరణం కుటుంబానికి, స్నేహితులకు, సమాజానికి తీరని లోటని సంతాప సందేశాలలో పేర్కొన్నారు. ఆయన స్మృతులు, సేవలు, మానవీయ విలువలు ఎల్లప్పుడూ అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని నివాళు లర్పించిన వారు తెలిపారు.

ఖాళీగా ఉన్న 19 వేల పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేయాలని...వినతి

తెలంగాణ డిజీపీ సీవి ఆనంద్ ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి.

వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ హైదరాబాద్ డీజీపీ కార్యాలయం లో తెలంగాణ డిజీపీ సీవి ఆనంద్ ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి.తనతో పాటు నిరుద్యుగ జేఏసీ నేతలు, పోలీస్ అస్పిరెంట్ ల బృందం.తక్షణమే ఖాళీగా ఉన్న 19 వేల పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి.పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలని విజ్ఞప్తి.పోలీస్ కానిస్టేబుల్ కు 36 ఏళ్లు, ఎస్సై 38 ఏళ్ల వరకు పెంచాలని లేఖలో అభ్యర్థన.జీవో 46 రద్దు చేసి గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు నష్టం వాటిల్లకుండా చూడాలని సూచనలు చేశారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట జూన్ 9:(లోకల్ గైడ్ న్యూస్)నారాయణపేట మంగళవారం ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమె రాల ఎ, అగ్నిప్రమా దాల నివారణ కోసం ఏర్పా టు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్వి షర్లు, ఇతర భద్రతా పరిక రాలను తనిఖీ చేశారు.అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పా టు చేసిన పోలీసు బందోబ స్తు, భద్రతా రిజిస్టర్లు, సంద ర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువం టి అలసత్వం ప్రదర్శించరా దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ లో పారదర్శకతను నిర్ధా రించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీ ఎం గోదాం తనిఖీలు నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయం లో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమా ణాలను పకడ్బందీగా అమ లు చేస్తున్నామని అన్నారు. గోదాంలోని భద్రతా ఏర్పాట్ల ను నిరంతరం పర్యవేక్షిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎలక్షన్ సెల్ సూపరింటెం డెంట్ జయ సుధ, తహసీ ల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సి పల్ కమిషనర్ శంకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు, సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

వ్యవసాయం-విద్యుత్ అవసరాలపై ప్రాధాన్యం దేవాదుల ప్రాజెక్టుతో సాగులో అభివృద్ధి

రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు

ఉచిత విద్యుత్ పథకం -ప్రజలకు ప్రయోజనం

మహిళా సంఘాలు, సంక్షేమ పథకాల అమలు

ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్):ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ. 60.62 కోట్ల వ్యయంతో విద్యుత్ అభివృద్ధి పనులు-సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు.జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ.



60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు సంబంధించిన నూతన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్

అందించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు.ఈ క్రమంలో ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఘనపూర్ (స్టేషన్) ప్రాంత అభివృద్ధికి ఈ విద్యుత్ సబ్ స్టేషన్లు కీలకమన్నారు. ఒకప్పుడు వలసలకు కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం దేవాదుల ప్రాజెక్టు, ఉచిత విద్యుత్ వల్ల వ్యవసాయ అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రఘునాథపల్లి 132 కేవీ సబ్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, లైన్ షిఫ్టింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కూడా కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. రైతులు, ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరా రైతు సేవా కేంద్రాల మహిళలకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరింత స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.అనంతరం టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. రూ. 60.62 కోట్ల వ్యయంతో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లోడ్ మేనేజ్‌మెంట్ మెరుగుపడటంతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉంటుందని తెలిపారు.తదనంతరం ట్రాన్స్‌కో సీఎండీ మాట్లాడుతూ.. విద్యుత్ రంగ అభివృద్ధి కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. అధిక లోడ్ సమయంలో సమర్థవంతమైన విద్యుత్ నిర్వహణ ద్వారా సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని, వ్యవస్థ మరింత బలపడుతుందని వివరించారు.

జాజాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు

నారాయణపేట జూన్ 9:నారాయణపేట మండలం జాజాపూర్ లో మంగళవారం పోచమ్మ బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ప్రత్యేకంగా అమ్మవారికి కురుమ కులస్తులు బోనాలు సమర్పించారు.అమ్మవారికి మేకలు, కోళ్లు,గొర్రెలు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు బాగా కురియాలని పాడి పంటలు వెల్లివిరియాలని తమ జీవాలు క్షేమంగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.

విమర్శలు మాని హామీలు నెరవేర్చాలి
కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రేవంత్ కు లేదు
బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ నామాజీ

నారాయణపేట జూన్ 9: హిట్లర్ మనస్తత్వం గల కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేక బిజెపి పై,కిషన్ రెడ్డిపై అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధికి పెద్దపీట వేసిందని అందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషిని అన్నారు.ఆత్మనీర్భ భారత్ కింద పల్లెల ప్రగతికి గ్రామ పంచాయతీ లకు నేరుగా నిధులు అందిం చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఎస్ టి పి కింద మురుగునీటి శుద్ధి కోసం 3వేల 975 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.అలాగే 2 టైర్ నగరాల అభివృద్ధికి 1,420 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ట్రైబల్ ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం పచ్చ జెండా ఊపిం దని161 కిలో మీటర్ల 6 లైన్లు రోడ్డుకు టెండర్లు పిలిచిందని తెలిపారు.అలాగే హైదరాబా ద్ మెట్రో ఫేజ్ 2 కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని నిర్మాణ వ్యయంలో 50 శాతం కేంద్రం భరిస్తుందని కేంద్రం ప్రకటిం చిందని అన్నారు.తెలంగాం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నా రు.ఎన్నికల్లో ఎలాంటి హామీ లు ఇవ్వక పోయినా తెలంగా ణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని అన్నారు.ఇకనైనా విమర్శలు మాని హామీలు నెరవేర్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు

రోడ్డు ప్రమాద, భీమా చెక్ అందజేసిన సీపీ
వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్):రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా మంగళవారం ప్రమాద బీమా చెక్ ను అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్. కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆర్. సతీష్ గత సంవత్సరం మే 15వ తారీకు స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు. దీనితో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందజేయాలని సీపీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, సూపరింటెండ్ సంధ్య, సహాయకులు తులసి పాల్గొన్నారు

పేట జట్టు పై వనపర్తి గెలుపు

నారాయణపేట జూన్ 9:సమ్మర్ క్రికెట్ క్యాంపు లో భాగంగా మంగళవారం నారాయణపేట బాలాజీ ఐ టి ఐ కాలేజీ మైదానంలో ఎం డి సి ఎ ఆధ్వర్యంలో అండర్ 16 వనపర్తి నారాయణపేట జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో వనపర్తి జట్టు విజయం సాధించిందనీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఇంఛార్జి రమణ తెలిపారు.ఈ మ్యాచ్ ను ప్రారంబించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణించాలని అన్నారు.ఈ మ్యాచ్ పరిశీలకులు ముక్తార్ మాట్లాడుతూ క్రికెటర్లు వైభవ్ సూర్యను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు అజయ్,కార్తీక్,సురేష్,జహీర్,అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన'

లోకల్ గైడ్ ' ఖమ్మం' అత్యాచారం, దాడి ఘటనపై తెలంగాణ రక్షణ సేన పార్టీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఇటువంటి అమానుష ఘటన ఖమ్మం నగరంలో జరగడం అత్యంత బాధాకరమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. బాధిత బాలిక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు తెలంగాణ రక్షణ సేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేసి ఆదుకోవాలని, ఘటనకు పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.చిన్నారులు, మహిళల భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేవరకొండ సీఐ కార్యాలయాన్ని,
ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ జిల్లాపత్రికా ప్రకటనతేది: 09-06-2026దేవరకొండ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.. జూన్ 9..నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ దేవరకొండ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, ఇతర దర్యాప్తు సంబంధిత ఫైల్స్‌ను సవివరంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే హత్యలు, దోపిడీలు, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని, ప్రతి కేసులో పటిష్టమైన ఆధారాలు సేకరించి నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు డిస్పోజల్ కేసుల ఫాలోఅప్, వారెంట్ల అమలు తదితర అంశాలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత నమ్మకం పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బయోచార్ తో నేల భవిష్యత్తు భద్రం:
ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి.

రాజేంద్ర నగర్,జూన్ 9 (లోకల్ గైడ్): పంటల వ్యర్థాలు, అవశేషాలను ఉపయోగించి పైరోలిసిస్ విధానంలో తయారు చేసే బయోచార్, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. బయోచార్ వినియోగం ద్వారా పంటల దిగుబడి పెరగడమే కాకుండా, కార్బన్ నిల్వ సాధ్యమవుతుందని, ఇది క్లైమేట్-స్మార్ట్ సాగు దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో ఉన్న పూల పరిశోధన స్థానం లో బయోచార్ విధానంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హార్టికల్చర్‌లో బయోచార్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నేల సారాన్ని పెంపొందించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, సూక్ష్మజీవుల క్రియాశీలతకు మద్దతు ఇవ్వడం బయోచార్ వాడకంతో ముడిపడి ఉన్నాయన్నారు. అలాగే రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో బయోచ్చార్ వాడకం భవిష్యత్తులో ప్రధాన ఆయుధంగా పని చేయనుందన్నారు. రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కలిసి బయోచార్ ఆధారిత సాంకేతికతలను విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు. యూనివర్సిటీ ఈ దిశగా పరిశోధన, శిక్షణ, అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తుందని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. తెలంగాణను క్లైమేట్-స్మార్ట్ హార్టికల్చర్ లో ముందంజలో నిలపడం యూనివర్సిటీ లక్ష్యమని, బయోచార్ వంటి ఆవిష్కరణలు రైతులకు శక్తినిస్తాయని, నేలలను సుసంపన్నం చేస్తాయని, భవిష్యత్ తరాలకు పోషక భద్రతను అందిస్తాయని రాజి రెడ్డి పునరుద్ఘాటించారు.కార్యక్రమంలో బయోచ్చార్ నిపుణులు డాక్టర్ ఆరిఫ్ ఖాన్, రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, పూల పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ జ్యోతి, కూరగాయల పరిశోధన సంస్థ అనితకుమారి, కళాశాల అసోసియేట్ డాక్టర్ ప్రశాంత్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

రూ.15 లక్షల సొంత నిధులతో పటాన్చెరు ఎంఎల్ఎస్ పాయింట్‌లో వే బ్రిడ్జి ప్రారంభించిన..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పఠాన్ చేరు, జూన్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రేషన్ డీలర్ల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పఠాన్ చేరు ఎమ్మెల్యే, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పటాన్చెరులోని ఎంఎల్ఎస్ (ఏంఎల్ఎస్) స్టాక్ పాయింట్‌లో ధాన్యం తూకం వేసే సమయంలో డీలర్లు నష్టపోకుండా ఉండేందుకు రూ.15 లక్షల సొంత నిధులతో ఏర్పాటు చేసిన వే బ్రిడ్జిని మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రజలతో నిరంతరం సత్సంబంధాలు కలిగి సేవలందిస్తున్న రేషన్ డీలర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని తెలిపారు. స్టాక్ పాయింట్లలో వే బ్రిడ్జి లేకపోవడం వల్ల ధాన్యం తూకం సమయంలో ప్రతిసారీ నష్టపోతున్నామని రేషన్ డీలర్లు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సొంత నిధులతో వే బ్రిడ్జి ఏర్పాటు చేయించామని చెప్పారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనిని తాను బాధ్యతగా చేపట్టి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్‌లోనూ వే బ్రిడ్జిలు రేషన్ డీలర్ల విజ్ఞప్తి మేరకు సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్ స్టాక్ పాయింట్లలో కూడా వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. వచ్చే రెండు వారాలలో ఆయా ప్రాంతాలలో వే బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్‌లో వే బ్రిడ్జిలు ఏర్పాటు చేసి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం రేషన్ డీలర్లకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ

సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రేషన్ డీలర్ల సంక్షేమం కోసం రూ.15 లక్షల సొంత నిధులతో వే బ్రిడ్జి ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికే దక్కుతుందని ప్రశంసించారు. రేషన్ డీలర్ల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు అనంతం, జిల్లా ఉపాధ్యక్షుడు జయప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, వెంకటేష్, ధనరాజ్ గౌడ్, రాజు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

చెట్లు నాటి సంరక్షించాలి
రేంజ్ అధికారి కమాలుద్దీన్

నారాయణపేట జూన్ 9(లోకల్ గైడ్) చెట్లు ప్రగతి పదానికి మెట్లని ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలని అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ కమాలుద్దీన్ తెలిపారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎక్లాస్పూర్ గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమలుద్దీన్ మాట్లాడుతూ నేడు మనం నాటిన చెట్లే రేపు మహా వృక్షాలుగా మారి మనకు జంతువులకు పక్షులకు నీడనిస్తాయని తెలిపారు. ఎలాంటి శుభకార్యాలు జరిగిన ఒక మొక్క నాటి గుర్తు చేసుకోవాలన్నారు.

అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి (లోకల్ గైడ్) జూన్ 9జిల్లాలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం, ప్రతి చిన్నారికి విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.మంగళవారం రామారెడ్డి మండలంలోని రాజ కాలనీ లో నిర్వహించిన బడి బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఇంటింటి ప్రచారం ద్వారా పాఠశాల వయస్సు కలిగిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన చిన్నారులకు ప్రీ-ప్రైమరీ తరగతుల్లో, అలాగే ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అడ్మిషన్లు నమోదు చేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న విద్యార్థులను కూడా గుర్తించి నమోదు చేపట్టడం జరిగిందని అన్నారు.అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.పాఠశాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యే సమాజాభివృద్ధికి పునాదిగానిలుస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం, త్వరలో ప్రారంభం కానున్న అల్పాహార పథకం, డిజిటల్ విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో
ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి...

దేవిలాల్ తండాలో దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు..

వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని దేవిలాల్ తండాలో గిరిజన సోదర సోదరీమణుల ఆహ్వానం మేరకు మంగళవారం రోజున నిర్వహిస్తున్న దుర్గమ్మ పండుగ వేడుకల్లో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలు, ప్రసాదించాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని వారి ఆత్మీయ అభినందనలు స్వీకరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ సమాజానికి గర్వకారణమని అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పెద్దలు, మహిళలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.....

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి.
-కలెక్టర్, డీఈవోలకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి.

హైదరాబాద్, జూన్ 09 (లోకల్ గైడ్): హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాలలో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ ప్రతినిధులు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో బాగంగా వారి పిల్లల చదువులకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 80 శాతం మంది జర్నలిస్టులు వేతనాలు సరిగా లేక నెలవారీ ఆదాయం లేక వారి పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నారని,ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ను కలిసి వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, పి. సంతోష్ కుమార్, అధ్వయిజర్ గోవింద్ నాయక్, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులున్నారు. అనంతరం వారు హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈఓ) యాదయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు.

అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం
వికారాబాద్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

లోకల్ గైడ్,వికారాబాద్ :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జూన్ 11 గురువారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ లో సుమారు 100o పోస్టులు ఫార్మసిస్ట్ ,ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని వీటికి నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి ఫార్మా.డి-ఫార్మ్ ,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు.ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

విగ్రహావిష్కరణ భూమిపూజను అడ్డుకున్న పోలీసులు
మిడ్జిల్‌లో ఉద్రిక్తత.. రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

మిడ్జిల్ జూన్ 9(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ భర్త మన్నె వెంకట్ రెడ్డి విగ్రహావిష్కరణకు చేపట్టిన భూమిపూజ కార్యక్రమం మంగళవారం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వ స్థలంలో విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజనిర్వహించేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.భూమిపూజ కార్యక్రమాన్ని నిలిపివేయాలని పోలీసులు సూచించగా, పంచాయతీ కార్యదర్శి, పోలీసు అధికారులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విగ్రహావిష్కరణ భూమిపూజను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా కార్యక్రమం నిర్వహించరాదని అధికారులు స్పష్టం చేయగా, బీఆర్ఎస్ నాయకులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం పరిస్థితి సద్దుమణిగింది. చివరకు ప్రభుత్వ స్థలంలో కాకుండా సొంత స్థలంలోనే విగ్రహావిష్కరణకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించుకుని బీఆర్ఎస్ నాయకులు అక్కడి నుంచి వెనుదిరిగారు మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, జిల్లా నాయకులు బాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శశిరేఖ, బాలు, శ్రీనివాస్ గౌడ్, గంజి కృష్ణ, గంజి శేఖర్, శ్రీనివాసులు, అయ్యప్ప రెడ్డి, నారాయణరెడ్డి, జంగా రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిని కాపాడి అమరుడైన అనురూప్.
ఆయన కుటుంబానికి అండగా ఉంటాం.

భువనగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి.

అమెరికా నుంచి స్వగ్రామానికి మృతదేహం.

ఎంపీ చామల, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి, మందుల సామెల్ నివాళి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): అమెరికాలోని సెబాన్ నదిలో ముగ్గురిని కాపాడి ప్రాణాలు కోల్పోయిన అనురూప్ రెడ్డి మృతదేహానికి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాళి అర్పించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లికి చెందిన కోడూరు రాజేందర్‌రెడ్డి దుర్గాభవాని దంపతుల చిన్న కుమారుడు అనురూప్ రెడ్డి రెండేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసి వారం రోజుల్లో ఉద్యోగంలో చేరాల్సి ఉండగా గత నెల 30న స్నేహితులతో కలిసి లూసియానాలోని టోరోడో పార్కు వద్ద సెబాన్ నది వద్దకు వెళ్లారు. ముగ్గురు స్నేహితులు లోతులోకి వెళ్లి నీటిలో మునగగా అనురూప్ వారిని ఒడ్డుకు లాగి తాను వస్తుండగా నదిలో వేసిన ఓ వల అతడి కాళ్లకు చుట్టుకుంది. ఈ క్రమంలోనే నీటమునిగి అనురూప్ ప్రాణాలు కోల్పోయారు. 10 రోజుల తర్వాత యువకుడి మృతదేహం కవాడిపల్లికి చేరుకోగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.అనురూప్ మృతదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ఎంపీ చామల, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామెల్ శోకసంద్రంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు. యువకుడి త్యాగానికి గుర్తుకు సీఎం రేవంత్ రెడ్డి పంపిన కమెండేషన్ లెటర్ ను వారు కుటుంబసభ్యులకు అందజేశారు. అనురూప్ సమయస్ఫూర్తితో ముగ్గురిని కాపాడినా తాను ప్రాణాలు కోల్పోవటం దురదృష్టకరమన్నారు. అనురూప్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం

- ఓటు హక్కు పరిరక్షణలో బిఎల్ఏల పాత్ర కీలకం.
- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- విజయవంతంగా ముగిసిన బిఎల్ఏల శిక్షణ శిబిరం.

లోకల్ గైడ్/తాండూర్: ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణదారం అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "సర్" (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ ఆదేశాల మేరకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏ)ల ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "సర్" రాష్ట్ర కన్వీనర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, టీపీసీసీ నియమించిన ప్రత్యేక ట్రైనర్ వెంకట రమణ , సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి పాల్గొని సర్ విధివిధానాలు, ఓటరు జాబితా, సవరణ ప్రక్రియ, బిఎల్ఎల బాధ్యతలు మరియు చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎంఆర్ మాట్లాడుతూ...ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం.సర్ ప్రక్రియ ప్రజాస్వామ్యంకు ముప్పు.1951-2004 వరకు దాదాపు 8 సార్లు ఓటరు విశ్లేషణ జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడ సర్ ప్రక్రియ జరిగింది, కానీ ఈ సారి జరిగినట్టుగా ఎప్పుడు జరగలేదు అని అన్నారు.బీజేపీ ప్రభుత్వం చెబుతున్నట్లు సర్ ప్రక్రియ అనేది ప్రజాస్వామ్యం బలపడేట్లు జరగడం లేదు, ఈ సారి జరిగే సర్ ప్రక్రియ బీజేపీ ప్రభుత్వం కనుసైగలో ప్రజాస్వామ్యంకు ముప్పు తేచ్చే విధంగా కొనసాగుతుంది అని వెల్లడించారు.సర్ ప్రక్రియలో ముఖ్యంగా నకిలీ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగించడం జరగాలి, కానీ ఇప్పటికే సర్ ప్రక్రియ జరిగిన బీహార్, పశ్చిమ బెంగాల్ తో పాటు పలు రాష్ట్రలను మనం గమనిస్తే అక్కడ నకిలీ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగించడం ప్రక్కన పెడితే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించడం పనిగా పెట్టుకున్నారు వ్యాఖ్యానించారు.రాజ్యాంగం బద్దంగా కేంద్రం ఎన్నికల సంఘం పరివేక్షణలో జరిగే సర్ ప్రక్రియ బీజేపీ ప్రభుత్వం కనుసైగలో జరుగుతుంది కావున, మీరు బిఎల్ఎల, (ప్రజాప్రతినిధులం) దానికి అడ్డు కట్టవేయడానికి సిద్దంగా ఉండాలి అని ఆదేశించారు.ఇందుకోస ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఎలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలని తెలిపారు.ఈ నెల రోజుల వ్యవధి అనేది మనకి చాల ముఖ్యమైనది. ఈ సమయంలో మన పార్టీ తరుపున నియమించిన బిఎల్ఏ లు వారితో కలిసి పని చేయాల్సిన అవసరం ఉంటుంది.మీ పై పూర్తి నమ్మకం ఉంచి పార్టీ మీకు అవకాశం కల్పించింది. కావున ఓటరు జాబితా పరిశీలనడూప్లికేట్ ఓట్ల గుర్తింపు, అర్హులైన ఓటర్ల నమోదు, చిరునామా మార్పు అనేది పూర్తిగా పార్టీ పరంగా మీరు భాధ్యత తీసుకోవాలి అని స్పష్టికరించారు.ముఖ్యంగా సర్ ప్రక్రియ సమయంలో బిఎల్ఎలు ఫోటోలకు పరిమితం కాకుండా పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 269 బూత్‌ల దూాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ మరియు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కార్యక్రమానికి
మహాలక్ష్మి సంఘం సభ్యుల ప్రయాణం

మిడ్జిల్ జూన్ 9(లోకల్ గైడ్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో మిడ్జిల్ మండల మహిళా సంఘాల సభ్యులకు హైదరాబాద్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావడానికి మంగళవారం బస్సు సౌకర్యం కల్పించారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి సంఘం సభ్యులు ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు స్వాతి, అప్రవున్నిసా బేగం, లక్ష్మీదేవి, ఏపీఎం హైమావతి, సీసీలు మంగమ్మ, రవి, వెంకట్, కానిస్టేబుల్ ప్రశాంతి, ఆశా వర్కర్ గీత తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని మహాలక్ష్మి సంఘాలతో పాటు ఇతర మహిళా సంఘాల సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల అభివృద్ధి, సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు నియంత్రించాలి.
అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.

ప్రైవేట్ పాఠశాలలో స్టేషనరీ బుక్స్ విక్రయించారదు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి.

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబీవీపీ) నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలల సమస్యలను పరిష్కరించాలని వీజూ డి. కుర్మయ్య ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, ఫీజుల భారం, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు, ఫర్నిచర్ మరియు ఇతర విద్యా సౌకర్యాల లోపంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు మరియు ఇతర విద్యా సామగ్రి అందేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చారు.అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. యూనిఫామ్ లు, బస్సు ఫీజులు, స్పెషల్ ఫీజులు, పుస్తకాల ఫీజులు, మరియు వివిధ ట్రాండ్ల పేర్లతో వేల నుంచి లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్య హక్కు చట్టం ఆర్టీఈ ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25% ఉచిత సీట్లు కేటాయింపును తప్పనిసరిగా అమలు చేసి పేద మరియు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనల ప్రకారం వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల హక్కుల కోసం ఎబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, శివ, జీవన్, విష్ణు, రమేష్ ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమావేశానికి తోగుట మండలం నుంచి
ప్రత్యేక బస్సులో మహిళా సంఘాల ప్రతినిధుల ప్రయాణం

తోగుట (లోకల్ గైడ్) జూన్ 09: తోగుట మండల సమైక్యకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక బస్సును కేటాయించింది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి సమావేశానికి మండలంలోని మహిళా సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎంఎస్, ఓబీఎస్ సభ్యులు, గ్రామ సంఘాల ఓబీఎస్‌లు, ఏపీఎంలు, సీసీలు, ఎంఎస్ఏ, ఎంసీఓలు, వీఓఏలు ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు. ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి, సాధికారతకు ప్రాధాన్యత ఇస్తోందని, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకు ప్రతినిధులు ఉత్సాహంగా వెళ్లారు.మండల సమైక్యకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం పట్ల మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా మహిళా సంఘాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు వారు పేర్కొన్నారు.

వైభవంగా జన్మదిన వేడుకలు

మిడ్జిల్ జూన్ 9(లోకల్ గైడ్):మిడ్జిల్ మండలకేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో బరిగెల శోభారాణి -- ప్రకాష్ దంపతుల కుమారుని జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్పర్ల ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే తల్లి , మాజీ జెడ్పీటీసీ గౌస్ రబ్బానీ, సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అతిథులు కేక్ కట్ చేసి చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌పై
ఆకస్మిక తనిఖీ.. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్
బలోపేతానికి ఏసీపీ సుమన్ కుమార్ ఆదేశాలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 9:సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ట్రాఫిక్ ఏసీపీ ఎం. సుమన్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ట్రాఫిక్ అమలు చర్యలను సమీక్షించారు.తనిఖీల సందర్భంగా స్టేషన్‌లోని వసతులు, సిబ్బంది హాజరు, పనితీరు, పట్టణంలో కొనసాగుతున్న ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఈ-చలాన్ రికార్డులు, ప్రమాదాల రిజిస్టర్లు, పరిపాలనా పత్రాలు, పెండింగ్ కేసుల వివరాలను నిశితంగా తనిఖీ చేశారు.స్టేషన్ రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఏసీపీ, పరిశుభ్రతను నిరంతరం పాటించాలని సూచించారు. స్టేషన్‌లో అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాల పనితీరును కూడా పరిశీలించి వాటిని సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఈ-చలాన్లు, ఇతర పరిపాలనా అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు.ప్రజలకు సురక్షితమైన రవాణా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ట్రాఫిక్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ట్రాఫిక్ ఏసీపీ ఎం. సుమన్ కుమార్ పేర్కొన్నారు.

మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం
దేశాయ్ బీడీ కంపెనీలో అవగాహన సదస్సు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 9:మహిళలు, విద్యార్థినులు, బాలికల రక్షణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని సిద్దిపేట ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ.బి. దుర్గ తెలిపారు.మంగళవారం సిద్దిపేట పట్టణంలోని దేశాయ్ బీడీ కంపెనీలో జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళా కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ దుర్గ మహిళల హక్కులు, భద్రతా చట్టాలు, న్యాయ పరిరక్షణ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, కార్యాలయాల్లో వేధింపులు, సోషల్ మీడియా ద్వారా జరిగే వేధింపుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా వంటి అంశాలు చట్టరీత్యా నేరాలని, వాటి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చిన్నారులకు 'గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్' గురించి తల్లిదండ్రులు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, పెరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ బుల్లీయింగ్ నుంచి రక్షణ కోసం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.మహిళలు ఎలాంటి వేధింపులు లేదా సమస్యలు ఎదుర్కొన్నా అధైర్యపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు లేదా సిద్దిపేట షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712667434కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఇన్స్పెక్టర్ ఎ.బి. దుర్గ స్పష్టం చేశారు.

రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు...

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం

ఖమ్మం, జూన్ 9:లోకల్ గైడ్ :రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల స్టాక్ పాయింట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లొకేక్ గైడ్), జూన్ 09 : జిల్లాలో ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో

మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా యూరియా, ఇతర ఎరువుల పంపిణీ జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా క్రాప్ బుకింగ్ కలిగి ఉన్న రైతులకే పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా నిర్ణీత పరిమాణంలో బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. బ్యాక్ వాటర్ ఏరియాలోని భూములను ప్రభుత్వం భూసేకరణ జరిపి నష్టపరిహారం చెల్లించినందున, అలాంటి భూములలో పంటలు సాగు చేసే వారికి క్రాప్ బుకింగ్ చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పంట భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. కాగా, ఆయా గ్రామాలలో అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తిస్తూ, త్వరితగతిన కేటాయించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడ కూడా స్థలం అందుబాటులో లేనందున నిధులు వెనక్కి మళ్ళిపోకుండా చొరవ చూపాలని అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) అమలుకు సంబంధించి బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలకు ఆయా విడతలలో అందించనున్న శిక్షణ కార్యక్రమాలలో సహాయ ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రీ-మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ జన గణన ప్రక్రియ పక్కాగా జరిగేలా నిశిత పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఆయా మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్‌గా మాచిపెద్ది శివకుమార్

సేవలకు గుర్తింపుగా కీలక బాధ్యతలు అప్పగింపు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ నూతన చైర్మన్‌గా నాగర్‌కర్నూల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం నాయకుడు మాచిపెద్ది శివకుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ తన కార్యాలయంలో శివకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి నూతన బాధ్యతలను అప్పగించారు. మాచిపెద్ది శివకుమార్ పట్టణ, జిల్లా స్థాయిలో ఆర్యవైశ్య సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సేవలందిస్తున్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల అమరవాది లక్ష్మీనారాయణ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, నాగర్‌కర్నూల్ జిల్లా మహాసభ ఎన్నికల నిర్వహణ చైర్మన్‌గా శివకుమార్‌ను నియమించారు. ఆ బాధ్యతల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పర్యటించి మండల స్థాయి కార్యవర్గాల ఏర్పాటుకు కృషి చేశారు. అలాగే ఇటీవల నాగర్‌కర్నూల్ పట్టణ ఎన్నికల కన్వీనర్‌గా వ్యవహరిస్తూ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు.ఆయన సేవలు, సంఘం అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకత్వం విద్యా కమిటీ చైర్మన్ పదవిని అప్పగించింది.ఈ నియామకంపై ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

ప్రతి స్టాక్ పాయింట్ లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా బుకింగ్ యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా పంపిణీ

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్), జూన్ 09 : జిల్లాలో ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తనిఖీ చేశారు. నానో యూరియా వినియోగాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించండని,రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్, ఎడపల్లి లో గల ఎరువుల

గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపి, యాప్ వల్ల సమకూరే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు హితవు పలికారు. అయితే రైతులను నానో యూరియా కొనాలని బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీలర్ల లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లా రైతుల అవసరాలకు సరిపడా ప్రస్తుతం 27 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడ కూడా కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు నిల్వలను చేరవేస్తున్నామని తెలిపారు. పలు సొసైటీలు డిఫాల్ట్ లో ఉండగా, వాటి పరిధిలోని రైతులకు సైతం ఇబ్బందులు తలెత్తకూడదని, స్థానికంగానే వారికి ఎరువులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో డీ.సీ.ఎం.ఎస్ ద్వారా ఎరువుల పంపిణీ జరిపిస్తున్నామని అన్నారు. ఒకింత ముందుగానే పంటలు విత్తుకునే బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని, తదుపరి నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలో కూడా పక్కాగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని, స్టాక్ పాయింట్లకు ఎరువుల నిల్వలు చేరవేశామని కలెక్టర్ వివరించారు. మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ దత్తాద్రి, జానకంపేట్ సర్పంచ్ అనురాధ, సొసైటీ చైర్మన్ నరేందర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి దందా అడ్డుకున్న ఆర్ఐ పై దౌర్జన్యం

కారు తాళాలు లాక్కొని గంటలపాటు నిర్బంధం

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 9 : మండల పరిధిలోని కొత్త తండా గ్రామ గ్రామపంచాయతీ సమీప గుట్ట ప్రాంతంలో రెండు రోజులుగా కొనసాగుతున్న అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దౌర్జన్యానికి పాల్పడిన ఘటన మంగళవారం ఉద్రిక్తతకు దారితీసింది. స్థానికుల సమాచారం మేరకు, తహసీల్దార్ ఆదేశాలపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ఆలీ అక్బర్, జీపీఓ బంపర్, భాస్కర్ తదితర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా మట్టి తరలింపు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ట్రాక్టర్లను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి అనుచరులు రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఆర్ఐ ప్రయాణిస్తున్న కారు తాళాలను బలవంతంగా లాక్కొని, నువ్వెవడివి? అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో ఘటన స్థలంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గంటలపాటు నిర్బంధించడంతో పరిస్థితి విషమించడంతో ఆర్ఐ ఆలీ అక్బర్ తహసీల్దార్‌కు సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పి నట్లు తెలిసింది. ఈ ఘటనపై ఆర్ఐ ఆలీ అక్బర్ మాట్లాడుతూ.. అక్రమ మట్టి తరలింపు జరుగుతోందన్న సమాచారం మేరకు తాము మాదారం కొత్త తండా ప్రాంతానికి వెళ్లినట్లు తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు కారు తాళాలు లాక్కొని తమను వెళ్లనీయకుండా అడ్డుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా తనను ఎమ్మెల్యే పీఏతో మాట్లాడించారని, కారు తాళాలు లాక్కోవడం సరికాదని తాను చెప్పగా ఎమ్మెల్యే పి.ఏ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అక్రమంగా నడుస్తున్న ట్రాక్టర్లను అక్కడి నుంచి పంపించిన అనంతరం, పోలీసులు చేరుకున్న తర్వాతే తాళాలు తిరిగి అప్పగించినట్లు పేర్కొన్నారు. విధులకు ఆటంకం కలిగచడం, ప్రభుత్వ అధికారిపై దౌర్జన్యనీకి పాల్పడడం వంటి అంశాలపై సంబంధిత వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లుగా ఆర్ఐ వెల్లడించారు. సహజ వనరుల పరిరక్షణ కోసం చర్యలు చేపడుతున్న ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనియాషంగా మారింది.

జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

లోకల్ గైడ్ ‘ ఖమ్మం టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై స్పందించిన మంత్రికలెక్టర్, డీఈవోలకు సూచిస్తానని వెల్లడిఖమ్మం : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ – 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది. అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచిత బోధనాభ్యాస అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా ఇదీ సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇదీ అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా... సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరఫున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాషా, యాకేష్, గణేష్, పెండ్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాషా, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని త్వరగా అన్ లోడ్ చేసుకోవాలి.

-- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

వనపర్తి లోకల్ గైడ్ జూన్ 9 :(అంబటి స్వామి ప్రతినిది). గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరిధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యం పై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉంచకుండా తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని పౌర సరఫరాల అధికారికి సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి

లోకల్ గైడ్” ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం ఖమ్మం జిల్లాలో నడుస్తున్న స్కూల్ బస్సులు మరియు ప్రైవేట్ బస్సులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి , భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ – సీఐటీయూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ లు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో జిల్లా కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థుల మరియు సాధారణ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని కోరారు . వాహనాల బ్రేకులు , టైర్లు , అత్యవసర ద్వారాలు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ , ఫైర్ ఎక్స్టింగ్విషర్ , బీమా పత్రాలు , అనుమతులు మరియు ఇతర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు . ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జరుపుల ప్రమీల , మధు , టి. రాంబాబు లు పాల్గొన్నారు . అలాగే యూనియన్ నాయకులు ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ – సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ , నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో రాంనగర్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తు అనేక కార్యక్రమాలు చేపడుతుందని,సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం,మధ్యాహ్న భోజనం పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని

సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో భాగంగా బెల్లంపల్లిలో చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించారు.అదేవిదంగా కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,పరిసరాలను పరిశీలించారు.వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తు ప్రజలకు మెరుగైన,వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న భోజనశాల,ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల,అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రకృతి ఒడిలో జర్నలిస్టు వానరాశి జగన్ జన్మదిన వేడుకలు

వెన్నెల బీచ్ తీరంలో మరపురాని వేడుకలు... స్నేహితుల వినూత్న సత్కారం

(లోకల్ గైడ్ షాద్ నగర్)సమాజానికి దిశానిర్దేశం చేస్తూ...ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల గొంతుకగా నిలిచే జర్నలిస్టులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత.అలాంటి సామాజిక చైతన్యవంతుడు,జర్నలిస్టు వానరాశి జగన్ జన్మదిన వేడుకలు ఈసారి ప్రకృతి సాక్షిగా అత్యంత ప్రత్యేకంగా నిర్వహించబడ్డాయి.కర్ణాటక రాష్ట్రంలోని అందమైన వెన్నెల బీచ్ పరిసర ప్రాంతంలో జగన్ మిత్రులు, వానరసి జగన్ మిత్ర బృందం జర్నలిస్ట్ శంకర్, ఆత్మీయ మిత్రులు రామకృష్ణ,బక్కని పవన్ కుమార్, రాము సహచరులు కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సముద్ర అలల సవ్వడులు, ప్రకృతి అందాల నడుమ కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న స్నేహితులు, జర్నలిస్టు సహచరులు జగన్ సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జర్నలిస్టులు సమాజానికి కళ్లు, చెవులు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజాన్ని చైతన్యపరిచే వారి సేవలు అమూల్యమైనవి. అలాంటి వ్యక్తుల జీవితంలో ప్రత్యేకమైన రోజును ప్రకృతి ఒడిలో, ప్రశాంతమైన వాతావరణంలో జరపడం ద్వారా వారికి మానసిక ఉల్లాసం, స్ఫూర్తి లభిస్తుందని భావించి ఈ వేడుకను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ప్రకృతి అందాలు, సముద్రపు అలల మధ్య జరిగిన ఈ జన్మదిన వేడుకలు అందరికీ ఆహ్లాదాన్ని పంచాయి. స్నేహబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం వానరాశి జగన్ జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోనుంది.సమాజం కోసం కలం పట్టే వారికి... ప్రకృతి మధ్య ఘన సన్మానంజన్మదినం అనేది కేవలం వయసు పెరిగిన రోజు మాత్రమే కాదు.వ్యక్తి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ... అతని ప్రయాణాన్ని అభినందించే సందర్భం కూడా. అలాంటి భావనతో నిర్వహించిన వానరాశి జగన్ జన్మదిన వేడుకలు స్నేహం, గౌరవం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచాయి. ప్రకృతి సాక్షిగా జరిగిన ఈ వేడుకలు పాల్గొన్న ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

స్కూల్ బస్సులు ,
ప్రైవేట్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి



లోకల్ గైడ్" ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం ఖమ్మం జిల్లాలో నడుస్తున్న స్కూల్ బస్సులు మరియు ప్రైవేట్ బస్సులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి , భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ లు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో జిల్లా కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థుల మరియు సాధారణ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని కోరారు . వాహనాల బ్రేకులు , టైర్లు , అత్యవసర ద్వారాలు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ , ఫైర్ ఎక్స్టింగ్విషర్ , బీమా పత్రాలు , అనుమతులు మరియు ఇతర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు . ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జరుపుల ప్రమీల , మధు , టి. రాంబాబు లు పాల్గొన్నారు . అలాగే యూనియన్ నాయకులు ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ , నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

వరి ధాన్యాన్ని త్వరగా అన్ లోడ్ చేసుకోవాలి.

-- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

వనపర్తి లోకల్ గైడ్ జూన్ 9 :(అంబటి స్వామి ప్రతినిది). గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరిధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యం పై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉంచకుండా తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని పౌర సరఫరాల అధికారికి సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాధ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

స్కూల్ బస్సులు ,
ప్రైవేట్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి

జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం

ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలో నడుస్తున్న స్కూల్ బస్సులు మరియు ప్రైవేట్ బస్సులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి , భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ లు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో జిల్లా కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థుల మరియు సాధారణ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని కోరారు . వాహనాల బ్రేకులు , టైర్లు , అత్యవసర ద్వారాలు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ , ఫైర్ ఎక్స్టింగ్విషర్ , బీమా పత్రాలు , అనుమతులు మరియు ఇతర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు . ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జరుపుల ప్రమీల , మధు , టి. రాంబాబు లు పాల్గొన్నారు . అలాగే యూనియన్ నాయకులు ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ , నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిధుల మంజూరు హర్షణీయం
- భూసేకరణ పూర్తి చేసి పనులు త్వరగా ప్రారంభించాలి

-- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఏఐఎస్ఎఫ్ తరపున విప్లవ వందనాలు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్

(లోకల్ గైడ్ షాద్ నగర్)దశాబ్దాలుగా మన ప్రాంత రైతాంగం కంటున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తూ, భూసేకరణ కొరకు ఏకంగా రూ. 587 కోట్లు మంజూరు చేయించిన షాద్‌నగర్ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మన ప్రియతమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న రిజర్వేర్ సాధన చేసి చూపించారు" అని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ కొనియాడారు. ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు శంకరన్నకు అఖిల భారత విద్యార్థి సమైక్య తరపున హృదయపూర్వక విప్లవ వందనాలు తెలియజేశారు.మాట ఇస్తే తప్పని శంకరన్న గత పదేళ్ల కాలంలో ఎంతో మంది సీనియర్ నాయకుల వల్ల కాని పనిని, కొత్తగా ఎమ్మెల్యేగా అడుగుపెట్టినప్పటికీ శంకరన్న తన పట్టుదలతో సాధించి చూపించారని ఆకాష్ నాయక్ ప్రశంసించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన, చిట్టచివరి ప్రాజెక్టు అయిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ప్రభుత్వాన్ని పట్టుబట్టి ఒప్పించి రూ. 587 కోట్లు సాధించడం శంకరన్న అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు.రైతుల పక్షపాతి శంకరన్న నియోజకవర్గ ప్రజల మీద, రైతుల మీద ఉన్న ప్రేమతోనే శంకరన్న ఈ అద్భుతాన్ని సృష్టించారని, ఈ నిధుల వల్ల ఇక్కడి గిరిజన తండాల వలసల కన్నీళ్లకు త్వరలోనే ముగింపు పడబోతుందని హర్షం వ్యక్తం చేశారు.

కమ్మదానంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్థులు

(లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం కమ్మదానం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ లైట్లను నిన్న

సోమవారం రాత్రి ప్రజాప్రతినిధుల మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హైమాస్ట్ లైట్లు ఏర్పాటు వల్ల గ్రామంలో భద్రత పెరగడంతో పాటు రాత్రి సమయంలో ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుందని అన్నారు.తమ గ్రామానికి ఉపయోగపడే ప్రజాప్రయోజన కార్యక్రమాన్ని సొంత నిధులతో అమలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమ్మదానం సర్పంచ్ గోదుల లత కిరణ్ కుమార్ గౌడ్,ఉపసర్పంచ్ పెద్దింటి జగన్నాథ్,కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,పోమాలపల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,మెల్లగూడ సర్పంచ్ మంగారవి నాయక్,మాజీ సర్పంచులు నర్సిములు,చక్కటి వెంకటేష్ యాదవ్,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,కమ్మదానం గ్రామకమిటి అధ్యక్షులు శివగాళ్ల రాజు,వార్డు మెంబెర్స్ గులాబ్ శ్రీను,గడ్డమీది లక్ష్మి చెన్నయ్య గౌడ్,సిరిగిరి కవితవెంకటేష్ గౌడ్,చించేటి శేఖర్,కార్కొండ సత్యం,యేన్నెం నారాయణ్ రెడ్డి,శివగాళ్ల ఉమా వెంకటేష్,పెద్దింటి మహేష్, భార్గవి భాను ప్రకాష్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,నిజమోదిన్,శ్రీకాంత్ రెడ్డి,బాల్వంత్ రెడ్డి,హన్మంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,జోగమ్మాగూడం నర్సిములు,అంజి,బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణకు
రూ.587 కోట్లు కేటాయింపు శుభపరిణామం

షాద్‌నగర్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ముందడుగు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అభినందనీయం షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్

(లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్ల నిధులను కేటాయించడం శుభపరిణామమని షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అని తెలిపారు. ప్రాజెక్టు సాధన కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు, వినతిపత్రాలు, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఆశించిన పురోగతి కనిపించలేదన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సాధన కోసం నిరంతరం కృషి చేయడంతో భూసేకరణకు రూ.587 కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు భూసేకరణకు నిధులు కేటాయించడం ద్వారా షాద్‌నగర్ ప్రాంత ప్రజల ఆశలకు కొత్త ఊపిరి లభించిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు షాద్‌నగర్ తాలూకా జేఏసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, జేఏసీ కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలూకా కోఆర్డినేటర్ జాంగారి రవి, జేఏసీ ట్రెజరర్ గోర్ల రాము, ఉద్యమకారుడు మల్లేష్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు..

ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం
ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రగతి
స్కాలర్‌షిప్ ద్వారా ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం

(లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు గ్రామీణ ప్రగతి స్కాలర్‌షిప్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ గ్రామీణ ప్రగతి స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఈ ఏడాది గ్రామీణ ప్రగతి స్కాలర్‌షిప్ ద్వారా 26 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నుండి వారు ఎంచుకున్న ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సు పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం రూ.1 లక్ష వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో స్కాలర్‌షిప్ లక్ష్యాలు, విద్యార్థుల బాధ్యతలు, ఉన్నత విద్యలో లభించే అవకాశాలు, కెరీర్ అభివృద్ధి, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగేందుకు మెంటర్‌షిప్ కార్యక్రమం ద్వారా నిపుణుల మార్గదర్శకత్వం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే విద్యార్థులు సమాజానికి బాధ్యతగల పౌరులుగా, నాయకులుగా ఎదగాలనే లక్ష్యంతో వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు.కార్యక్రమంలో స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకొని ప్రగతి వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న విద్యా కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మురళీకృష్ణ, జగదీశ్, శంకర్ ద్యాగా, కార్తీక్, శ్రీకాంత్, ప్రగతి, తులసి, శృతి పాల్గొన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్, వజ్రలింగం, లింగం, రాజశేఖర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు.

ఈనెల 12న హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి '

లోకల్ గైడ్ ఖమ్మం' ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధుల అభినందన కార్యక్రమానికి రావాల్సిందిగా మంత్రి తుమ్మలకు... ఆహ్వానంతెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన హైదరాబాద్లోని చంపాపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు అభినందన సత్కారం మరియు ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, దారా రమేష్ తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, పులిపాటి ప్రసాద్, కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వర రావు, చీఫ్ కోఆర్డినేటర్ చారుగుండ్ల నరసింహమూర్తి, దారా మల్లికార్జునరావు, మాశెట్టి వరప్రసాద్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రధర్ రావు, పసుమర్తి గోపాలరావు, పాల్వాయి సీతయ్య, గుండు ఉమా, కాజా చక్రధర్ రావు తదితరులు పాల్గొని మంత్రి గారిని ఆహ్వానించడం జరిగింది.

కష్టకాలంలో మనతో నడిచేవారే మనవారు
మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ లో బీఆర్ఎస్ పార్టీ 7, 10 డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్ ల సమావేశాన్ని పులి రజినీకాంత్ అధ్యక్షతన మంగళవారం రోజున కాపువాడలోని మాతా గార్డెన్ లో నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి రాబోవు రోజుల్లో రాష్ట్రంలో ఎవరు చేయని విధంగా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తలను వేధిస్తే ఊరుకోను అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా పార్టీని మోసం చేసి పోయిన వారిని పట్టించుకోవద్దు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనుంది అని తెలిపారు.పార్టీ లోకి కొత్త రక్తం వస్తోంది, మరింత ఉత్సాహంగా పని చేద్దాం అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్స్ అప్రమత్తంగా ఉండి ఓటరు మ్యాపింగ్ చేపట్టాలని ఆయన తెలిపారు.బూత్ స్థాయిలో ఓటర్లకు అందుబాటులో

ఉంటూ క్షేత్రస్థాయిలో పని చేయాలని కోరారు. నేను ఎప్పుడు ప్రజలతో ఉన్నా, ప్రజల కోసమే ఉన్నా డివిజన్ వారీగా స్థానిక సమస్యలపై చర్చించి, పరిష్కరించేందుకు కృషి చేయాల్సి ఉంటుంది అన్నారు. గడప గడప తిరుగుతా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు. మనం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెలుదాం అని తెలియజేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజల్లో ఎండగడుదాం అని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడితే కార్యకర్తలపై,నాపై కేసులు నమోదు చేస్తున్నారు కేసులు నాకు కొత్త కాద

పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 9:జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి సూచించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ (డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీ) సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, వివిధ కోర్టుల న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏసీపీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లాలోని సివిల్ మరియు క్రిమినల్ కేసుల పెండింగ్ స్థితిపై సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అలాగే ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా వివిధ కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే అత్యధిక కేసులు పరిష్కరించే జిల్లాల్లో సిద్దిపేట ముందంజలో ఉండేలా న్యాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేయాలని, ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని
మర్యాదపూర్వకంగా కలసిన వరంగల్ పోలీస్ కమిషనర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్): జనగామ జిల్లా, చిల్పూర్ మండలం, పల్లగూడ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవంతో శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పాగుచ్ఛాలను అందజేశారు.

స్క్రాప్ దుకాణాలను తనిఖీ చేసిన చైర్ పర్సన్.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు స్క్రాప్ దుకాణాలను బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతు కనీస నిబంధనలు గాలికి వదిలేసి,కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా జనావాసాల్లో స్క్రాప్ దుకాణాలు ఏర్పాటు చేశారని ఆయా వార్డుల ప్రజల ఫిర్యాదు మేరకు స్క్రాప్ దుకాణాలు తనిఖీ చేశామన్నారు.జనావాసాల్లో ఏర్పాటు చేసిన స్క్రాప్ దుకాణాల వద్ద అపరిశుభ్రత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో వెంటనే స్క్రాప్ దుకాణాలను వేరే చోటికి తరలించాలని దుకాణ యజమానులకు సూచించారు.లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులను పర్యవేక్షించిన చైర్మన్.

బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని19వ వార్డులో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న కల్వర్టు పనులను చైర్ పర్సన్ దావ స్వాతి బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం పరిశీలించారు.వార్డులో మున్సిపాలిటీ గ్రాంట్ 5లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన కల్వర్టు నిర్మాణ పనులను పర్యవేక్షించి బస్తీ ప్రజలు,వాహనదారులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను దృష్టిలో పెట్టుకొని కల్వర్టు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్,అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు..

అర్హులైన రైతుల,విద్యార్థుల,స్వయం ఉపాది లబ్ధిదారుల లకు రుణాలు అందించాలి
--- జిల్లాలో రూ : 5 ,990 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ :

వనపర్తి లోకల్ గైడ్ జూన్ 9: (అంబటి స్వామి ప్రతినిధి). రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, మెప్మా సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీల సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల ద్వారా చేపట్టిన రుణాల పురోగతిపై కలెక్టర్ ఈ సమావేశంలో సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ, ఎం ఎస్ ఎం ఈ, విద్య, స్వయం సహాయక సంఘాల, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు పై కేటగిరి వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 5,990 కోట్ల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని విడుదల చేశారు. విడుదల చేసిన వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం బ్యాంకులు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, మెప్మా సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలని ఆదేశించారు. రుణాల మంజూరులో సిబిల్ స్కోర్‌ను ఒక ప్రమాణంగా పరిగణించినప్పటికీ, అర్హులైన రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి లబ్ధిదారులు రుణాల కోసం తిరస్కరణకు గురికాకుండా బ్యాంకులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో కొన్ని బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నాయని, అటువంటి బ్యాంకులు వెంటనే తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. బ్యాంకులు అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించి వ్యవసాయం, స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు తదితర రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలని కోరారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన తదితర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నిర్దిష్ట గడువులో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను కోరారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, పీఎం స్వనిధి, పీఎం విశ్వకర్మ పథకాలను సమీక్షించిన కలెక్టర్ లబ్ధిదారులకు రుణాల మంజూరులో ఆలస్యం అవకుండా కారణాలను తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పథకాల విషయంలో బ్యాంకులు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు సమన్వయం చేసుకొని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు అయిన సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన కు సంబంధించి ప్రతి బ్యాంకు లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఖాతాదారులందరికీ ఈ బీమా పథకాలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల కింద రుణాలు తీసుకునే ప్రతి ఒక్క లబ్ధిదారుకు బీమా పథకాలను వర్తింపజేయాలని తెలియజేశారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా రుణాల విషయంలో బ్యాంకులు ఆలస్యం చేయకుండా, నిబంధనల మేరకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. అలాగే విదేశీ విద్య లేదా ఉన్నత విద్య కోసం అధిక మొత్తంలో రుణాలు అవసరమైన విద్యార్థులకు విద్యా రుణాలు మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల మంజూరులో లక్ష్యాలను సాధించడమే కాకుండా అంతకుమించి రుణాలను మంజూరు చేసిన మూడు బ్యాంకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ ప్రతినిధులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, మెమెంటోను అందజేశారు. ఇక జిల్లా కేంద్రంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రతినిధులకు ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ప్లంబింగ్, కుకింగ్, ఏసీ రిపేరు వంటి వాటికి బాగా డిమాండ్ ఉందని, అటువంటి కోర్సులను అందుబాటులో ఉంచి ఆసక్తి కలిగిన వారికి శిక్షణ అందించాలని సూచించారు. అంతేకాకుండా, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రానికి సంబంధించి అందజేస్తున్న కోర్సుల గోడ పత్రికను ఆవిష్కరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన రూ. 5,339 కోట్ల వార్షిక రుణ లక్ష్యాలకు గాను జిల్లాలో ఉన్న బ్యాంకులన్నీ రూ. 4,943 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద నిర్దేశించిన లక్ష్యాలకు గాను 92.58% రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా నాబార్డ్ డి డి ఎం మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక రూపొందించడానికి కావాల్సిన సమాచారాన్ని వివిధ శాఖల వారిని కోరడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, ఆర్బీఐ ఎల్డిఓ డాక్టర్ ప్రదీప్ చంద్ర, నాబార్డ్ డి డి ఎం మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం మురళీకృష్ణ, ఎస్బిఐ ఆర్ఎం శ్రీ చరణ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్, ఇతర బ్యాంకు ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరస్పర అంగీకారం ద్వారా పెండింగ్లో ఉన్న కేసులు కొట్టివేత
లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వింధ్య నాయక్



నారాయణపేట జూన్ 9: నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి,లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వింధ్య నాయక్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరిం చడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. మే 9న జరగాల్సిన లోక్ అదాలత్ ఈనెల 20న జరుగనుంది అన్నారు. తదుపరి నారాయ ణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను గురించి ఆరాదీశారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వర గా క్లియర్ చేయాలని ఆదేశిం చారు. జిల్లాలోని అన్ని పోలీ స్ స్టేషన్లు నారాయణపేట టౌన్ ,రూలర్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ధన్వాడ, మక్తల్, కృష్ణ, నర్వ, మరియు మరికల్, ఎక్సైజ్ ఇతర స్టేష న్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఎక్సయిజ్ శాఖలో పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6500 కేసులను టార్గెట్ గా అయన నిర్దేశించారు. కార్య క్రమం విజయవంతం చేయ డానికి అన్ని టీములు సిద్ధం గా ఉండాలని ఈ లోక్ అదా లత్ ను కక్షిదారులు ఉప యోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసా గించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలు యు టి పి ఎస్, చార్జిషీట్, సైబర్ క్రైమ్స్ గురించి చర్చించారు, ముందుగా హై కోర్ట్ జడ్జి ఆదేశానుసారం ముందుగా జైలు లో ఉన్న ఖైదీల కేసుల ను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదే శించారు. ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి బి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ సహకరించి జాతీయ లోక్ అదాలత్ ను ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసుకోవాలని పోలీ స్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జ్ అవినాష్ ,డిఫెన్స్ కౌన్సిల్స్ కె లక్ష్మి పతి గౌడ్, పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

మైనర్ బాలికపై హత్యచారం దారుణం
సింగరేణి బిఆర్ఎస్ మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , జూన్ 9 : కారేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన తీవ్రంగా కలిచివేసింది. ఒక వ్యక్తి అసభ్య ప్రవర్తనకు పాల్పడి, అనంతరం ఆమెను భవనం నుండి తోసివేయడం వంటి అమానవీయ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసే విషయం. బాధితురాలి పట్ల జరిగిన ఈ దారుణ చర్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. మైనర్ బాలికల భద్రత విషయంలో ఎలాంటి రాజీకి చోటు లేదు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. ఈ కేసులో పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు కావడం సముచితమైన చర్య. దోషికి చట్టం ప్రకారం అత్యంత కఠిన శిక్ష పడేలా వేగవంతమైన , నిష్పక్షపాత విచారణ జరగాలని నేను కోరుతున్నాను. బాధితురాలికి తక్షణ వైద్య సహాయం, మానసిక మద్దతు మరియు పూర్తి న్యాయం అందించాలి. ఆమె కుటుంబానికి ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు అన్ని విధాలుగా అండగా నిలవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో అవగాహన పెంపొందించడం, మహిళల భద్రత కోసం చట్టాల కఠిన అమలు తప్పనిసరి చెప్పడం జరిగింది.

సామ రామ్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు
వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా మహమ్మద్...వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో టి పి సి సి మీడియా , కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రహమతుల్లా మహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన ×వీజ ఝశ్రీవత్ ఎబత్ కార్యక్రమం రీజినల్, జిల్లా కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశంలో వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా మహమ్మద్, కేతిడి దీపక్ రెడ్డి పాల్గొన్నారు.సమావేశంలో టాలెంట్ హంట్ కార్యక్రమ నిర్వహణ, యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసే అంశాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.అనంతరం రహమతుల్లా మహమ్మద్ సామ రామ్మోహన్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి వారి నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలి...

బెల్లంపల్లి (లోకల్ గైడ్)నరేంద్ర మోడీ ప్రభుత్వం గత12సంవత్సరాలుగా భారత్ దేశాన్ని పరిపాలిస్తు దేశ ప్రయోజనాలు,కార్మిక ప్రయోజనాలు కాలా రాస్తు బహుళ జాతి కంపెనీలకు కార్పొరేషన్లకు తాకట్టు పెడుతు దేశ రైతాంగాన్ని విచ్ఛిన్నం చేస్తుందని రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి అన్నారు.మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.సంఘటిత అసంఘటిత కార్మికుల ప్రయోజనాలను తుంగలో తొక్కుతు విదేశీ కంపెనీలపై ఆధారపడుతు దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే కుతంత్రాలు కుయుక్తులు చేస్తుందని,వ్యాపారీకరణ పేరుతో ఆదానీ,అంబానీలకు దేశ ఖనిజ సంపదను దారాదత్తం చేస్తు దేశ ఖనిజ సంపదపై పడ్డ కార్పొరేట్ బందిపోట్లకు మోడీ కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు.అనంతరం నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతు రాష్ట్రంలో దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి ప్రధాన కారణం బిజెపి అని,యుద్ధం సాకుతో పెట్రోల్,డీజిల్,వంట గ్యాసు ధరలను పెంచి,సామాన్యులపై భారం మోపుతుందని ఆరోపించారు.మనకు గ్యాస్,పెట్రోల్,డీజిల్ అందుబాటులో ఉన్నాయని పత్రికా ప్రకటనలు చేస్తూనే మరోవైపు పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలను పెంచుతున్నారని అన్నారు.ధరలు పెరగడం వల్ల చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు మూసి వేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.అధికారంలోకి రాకముందు బిజెపి ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ఇస్టారీతిన పరిపాలన కొనసాగిస్తుఃదని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ధరల పెరుగుదలను ఖండిస్తు నేడు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు,మేధావులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,బొంతల లక్ష్మీనారాయణ,కొండు బానేష్,బొల్లం తిలక్ అంబేద్కర్,కొంకుల రాజేష్,బొంకురి రామచందర్,కొండు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాతృ, శిశు మరణాల తగ్గింపే లక్ష్యం: డీఎంహెచ్ఓ డా. ధనరాజ్

పీఎంఎస్ఎంఏ 10వ వార్షికోత్సవం సందర్భంగా గర్భిణీలకు ప్రత్యేక వర్క్‌షాప్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 9:ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (ప్రధాన్‌మంత్రి సురక్షిత్

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పగడ్బందీగా నిర్వహించాలి...

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 25నుండి చేపట్టనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ విభాగం జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.మంగళవారం జిల్లాలోని హాజీపూర్,భీమారం,జైపూర్ మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్ తో కలిసి సందర్శించి సిబ్బందితో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం,సాదా బైనామా దరఖాస్తులు,భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కరణ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశవ్యాప్తంగా 3వ విడత సర్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25నుండి నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని,బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని,సూపర్ వైజర్లు,ఏఈఆర్వోలు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు.ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్ ను అందుబాటులోని తీసుకువచ్చి ప్రజల యొక్క ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు.సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని తెలిపారు.కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని,కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని,సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్దిష్ట గడువులోగా జారీ చేయాలని తెలిపారు.

గర్భిణీలు 'సురక్షిత మాతృత్వ అభియాన్' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్

జిల్లావ్యాప్తంగా 237 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు

46 మంది హైరిస్క్ గర్భిణీలను గుర్తించి ప్రత్యేక చిట్ చాట్

భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన, సమగ్ర గర్భధారణ వైద్య సేవలను అందించి, తల్లి శిశు మరణాలను తగ్గించడమే 'ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్' (పీఎంసమా) ముఖ్య ఉద్దేశమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డిమ్ ఎహెచ్ ఓ) డాక్టర్ మధుసూదన్ తెలిపారు. మంగళవారం రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్)లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. గర్భధారణ సమయంలోనే హైరిస్క్ (అధిక ముప్పు) ఉన్న గర్భిణీలను ముందుగానే గుర్తించి, వారికి తగిన వైద్య సేవలు అందించడం ద్వారా తల్లీ, బిడ్డల ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ఉచితంగా అందుతున్న వైద్య సేవలు:సమగ్ర పరీక్షలు:గర్భిణీలకు రక్తపోటు (బీపీ), బరువు, రక్తహీనత (ఎనిమియా), రక్తం, మూత్ర పరీక్షలతో పాటు అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ (స్కానింగ్) సేవలు.ఉచిత మందులు ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల పంపిణీ.ఆరోగ్య అవగాహన: ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యతపై కౌన్సిలింగ్.గర్భిణీలు తప్పనిసరిగా తమ వెంట 'మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్' (ఎంసీపీ) కార్డును తీసుకురావాలి. గర్భధారణ సమయంలో కనీసం నాలుగు సార్లు (ఏ ఎన్ సి చెకప్స్) పరీక్షలు చేయించుకోవాలి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సి ఎచ్సి సి , పీహెచ్సి , అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ సేవలు పూర్తిగా ఉచితం.జిల్లా వ్యాప్తంగా 237 మందికి తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన క్యాంపుల్లో మొత్తం 237 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 46 మందిని హైరిస్క్ గర్భిణీలుగా గుర్తించి, వారికి ప్రత్యేక పర్యవేక్షణ మరియు వైద్య సేవలను అందించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, రేగొండ పీహెచ్సి డాక్టర్ హిమబిందు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలి.

---- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..

వనపర్తి లోకల్ గైడ్ జూన్ 9: (అంబటి స్వామి ప్రతినిధి)..జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై అధికారులు ప్రథమ ప్రాధాన్యతగా పనిచేయాలని సూచించారు. రానున్న మూడు నెలల్లో జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటి ప్రాధాన్యతగా బుద్ధారం పెద్ద సముద్రం కు సంబంధించి 101 ఎకరాలు, గణప సముద్రం కు సంబంధించి 164 ఎకరాలు, తూముకుంట, సంగినేనిపల్లి కల్వకు సంబంధించి 94 ఎకరాల భూ సేకరణ వేగంగా అడుగులు ముందుకు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైన పేర్కొన్న భూములకు సంబంధించి మొత్తం ఎంతమంది రైతులు ఉంటారు, వారిలో పట్టా రైతులు ఎంతమంది అనే వివరాలతో డేటా తయారు చేయాలన్నారు. జిల్లాస్థాయి నెగోసియేషన్ కమిటీ ఏర్పాటు చేసి తేదీలు ఖరారు చేసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి నష్టపరిహారం గురించి చర్చించాలన్నారు. కమిటీ సమావేశం గురించి ముందస్తుగానే రైతులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జులై మొదటి వారంలోగా ఆయా భూములకు సంబంధించి అవార్డులు పూర్తి చేసే విధంగా పనులు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికుల ప్రమాద బీమాపై స్పష్టత ఇవ్వాలి....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి రిటైర్డ్ కార్మికులకు వర్తించే ప్రమాద బీమా పథకంపై బ్యాంకు అధికారులు, సింగరేణి యాజమాన్యం,జాతీయ కార్మిక సంఘాలు వెంటనే స్పష్టత ఇవ్వాలని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతు పదవీ విరమణ పొందిన కార్మికులకు 50లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనే డిమాండ్‌ను మరోసారి ముందుకు తీసుకొచ్చారు.ప్రస్తుతం రిటైర్డ్ కార్మికులకు ప్రమాద బీమా సదుపాయం అమలులో ఉందా లేదా అనే అంశంపై తీవ్ర సందిగ్ధత నెలకొందని పేర్కొన్నారు.ఈ విషయంలో స్పష్టమైన సమాచారం లేకపోవడంతో వేలాది మంది రిటైర్డ్ కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని,వారి కుటుంబ సభ్యుల్లోనూ గందరగోళం నెలకొందని తెలిపారు.ప్రమాద బీమా సదుపాయానికి సంబంధించిన అర్హతలు,అమలు విధానం,ప్రస్తుతం అమలులో ఉన్న పరిస్థితులపై సంబంధిత అధికారులు అధికారిక ప్రకటన విడుదల చేయాలని కోరారు.రిటైర్డ్ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని,అవసరమైతే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కార్మికులకు పూర్తి వివరాలు తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై బ్యాంకులు,సింగరేణి యాజమాన్యం,కార్మిక సంఘాలు సమన్వయంతో స్పందించి కార్మికుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ జిల్లా అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న,ప్రధాన కార్యదర్శి పూదరి నరసయ్య,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

రైతులకు అందుబాటులో బ్యాంకింగ్ సేవలు

దేశంలోనే 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం

ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలి

చెరువుమాదారం డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి

నేలకొండపల్లి, జూన్ 09:లోకల్ గైడ్ :పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో డీసీసీబీ బ్యాంకు శాఖ ఉండాలనే ఉద్దేశ్యంతో చెరువు మాదారం గ్రామంలో నూతన సహకార బ్యాంకు శాఖను ప్రారంభించామని తెలిపారు. సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నాయని అన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, ఇక్కడ అన్ని విధాలుగా కష్టపడే రైతులు నివసిస్తున్నారని అన్నారు. పాలేరుకు ఉన్న నీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేదని తెలిపారు.నిజాం హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్, కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన నాగార్జునసాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తవుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పాలేరు ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేస్తాయని పేర్కొన్నారు.కొండలను దాటుకుంటూ సొరంగాల ద్వారా గోదావరి జలాలు పాలేరు వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. కాలువలు, టన్నెల్ నిర్మాణాలపై గత పాలకులు నిర్లక్ష్యాలు తీసుకోకుండా పనులను పెండింగ్‌లో ఉంచారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుకు అదనంగా 4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావాలంటే జూలూరుపాడు టన్నెల్ పూర్తి కావాలని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్ యాతాలకుంట టన్నెల్ పనులు ఇటీవల పూర్తయ్యాయని, జూలూరుపాడు టన్నెల్‌ను కూడా ఏడాది వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గత రెండున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు లక్ష కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే సంవత్సరం లో 20 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మాత్రమే అది సాధ్యమైందన్నారు. ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రూ.20 వేల కోట్ల రుణమాఫీ, దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్నల వంటి పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంతమంది రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.డీజిల్, యూరియా సరఫరాలో జాతీయ స్థాయిలో సమస్యలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతు సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సమయం వచ్చినప్పుడు ఆశీర్వదించాలని కోరారు.ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, వర్షపాతం తగ్గే అవకాశాలపై వాతావరణ శాఖ హెచ్చరిస్తోందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం పరిస్థితులను బట్టి ఏ పంటలు సాగు చేయాలో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇస్తారని, వారికి రైతులు సహకరించాలని కోరారు.ప్రతి గ్రామం, మండలానికి సంబంధించిన వాతావరణ సమాచారాన్ని మొబైల్ యాప్ ద్వారా రైతులకు అందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. యూరియా, పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అవసరమైన మేరకు సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.భూసార పరీక్షలు చేయించుకుని అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని, అధిక ఎరువుల వినియోగం భూసారాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌తో పాటు అధిక ఆదాయం వచ్చే ఇతర పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు.తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజుల్లో పాలేరు ప్రాంతంలో ఎకరం భూమి రూ.50 వేలకే లభించేదని, ప్రస్తుతం రూ.50 లక్షలకు తక్కువ ధర ఎక్కడా లేదని తెలిపారు. ఒకప్పుడు పేదరికానికి ప్రతీకగా ఉన్న పాలేరు నేడు సంపన్న నియోజక వర్గంగా మారిందని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పూర్తి చేసుకుంటామని తెలిపారు.రైతుల భద్రత, రహదారుల పరిరక్షణ దృష్ట్యా కేజీ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో సహకార బ్యాంకులు కేవలం రైతులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం ప్రజల్లో ఉండేదని అన్నారు. ప్రస్తుతం ప్రతి ప్రధాన మండల కేంద్రంలో కొత్త శాఖలను ఏర్పాటు చేస్తూ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. కమర్షియల్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులతో పోటీగా సహకార బ్యాంకులు కూడా ఆధునిక సేవలు అందిస్తున్నాయని చెప్పారు.ఉమ్మడి రాష్ట్రం నుంచే సహకార రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఈ మార్పు సాధ్యమైందని అన్నారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండో డీసీసీబీ శాఖ ప్రారంభించడం సంతోషకరమని, దీనికి సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం డీసీసీబీ 54వ శాఖను ప్రారంభించడం సంతోషకర మన్నారు. గ్రామీణ ప్రజలు, రైతులకు ఈ బ్యాంకు సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. శాఖ విస్తరణకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలిప్రతి మూడు నెలలకు ఒక సారి బ్యాంకర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి డీసీసీబీ బ్యాంకులు అధికంగా రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. రైతులు కూడా రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తూ బ్యాంకు ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ.5 కోట్ల లాభాలను నమోదు చేసిందని తెలిపారు. బ్యాంకు అభివృద్ధి ఇదే విధంగా కొనసాగి మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని ఆకాంక్షించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి సిఈఓ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, డిసిఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తాం...

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు నియోజకవర్గంలో 14 క్లస్టర్లలో 24,900 దరఖాస్తుల స్వీకరణ

సాదాబైనామా సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

ప్రతి క్లస్టర్‌కు ముగ్గురు ప్రత్యేక అధికారుల నియామకం

ప్రజా దర్బార్ కార్యక్రమంపై మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, జూన్ 9:లోకల్ గైడ్ :ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజాదర్బార్ లో దరఖాస్తు ఇచ్చిన ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఖమ్మంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి పాలేరు నియోజకవర్గంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంపై మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారని చెప్పారు. జూన్ 12తో ఈ కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని చేపట్టామని, నియోజక వర్గంలోని మండలాలను మూడు క్లస్టర్ల చొప్పున విభజించి మొత్తం 14 క్లస్టర్లలో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో తాను స్వయంగా పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నానని పేర్కొన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా మొత్తం 24,900 దరఖాస్తులు అందాయని మంత్రి తెలిపారు. వీటిలో 11 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లకు, 5,200 దరఖాస్తులు ఆసరా పెన్షన్ లకు, 4,300 దరఖాస్తులు భూ సమస్యలకు సంబంధించినవని చెప్పారు. భూ సమస్యల విషయంలో గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చిన సమయంలో సాదా బైనామా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటిని ధరణి చట్టంలో పొందుపరచక పోవడంతో సమస్యలు పరిష్కారం కాలేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉపయోగపడే విధంగా భూ భారతి చట్టంలో సాదాబైనామాను చేర్చామని తెలిపారు.సాదాబైనామా అంశంపై హైకోర్టులో ఉన్న కేసును పరిష్కరించి రైతులకు ఊరట కల్పించామని చెప్పారు. మొదట సాదా బైనామా పరిష్కారంలో భూమి విక్రయించిన వ్యక్తి అనుమతి తప్పనిసరి అనే నిబంధనను చేర్చామని, అయితే రైతుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన సూచనల మేరకు ఆ నిబంధనను సవరించినట్లు

తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల్లో ఇప్పటికే 5.5 లక్షల దరఖాస్తులకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. మిగిలిన దరఖాస్తులకు మరో 15 రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని, 30 రోజుల నోటీసు గడువు పూర్తయిన అనంతరం అర్హులైన వారందరికీ పట్టాదారు హక్కులు కల్పిస్తామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్‌లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల్లో సుమారు 2,300 సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. మిగిలిన వాటిలో భూమి ఉన్నా పట్టా లేకపోవడం, పట్టాదారు పాస్‌బుక్‌లు లేకపోవడం, సర్వే సమస్యలు వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో సమగ్ర భూ సర్వే చేపడుతోందని, క్షేత్ర స్థాయిలో భూమిని అనుభవిస్తున్న వారికి హక్కులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో భూములు అనుభవిస్తున్నప్పటికీ పట్టాలు లేని రైతుల సమస్యలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొన్ని సర్వే నంబర్లలో కొంత భూమిని ప్రభుత్వం సేకరించిన కారణంగా మొత్తం భూమిపై నిషేధం నమోదైన సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన 11 వేల దరఖాస్తుల్లో అర్హులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసి రెండవ విడతలో వెంటనే 2 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమాల సందర్భంగా దాదాపు 45 వేల మంది ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నా నని, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకాన్ని ప్రజలు బలంగా వ్యక్తపరిచారని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే అంశాలను ప్రతిపక్షాలు ప్రస్తావిస్తే ప్రభుత్వం బేషజాలకు పోకుండా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, గత పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు స్వలాభం కోసం ప్రజా ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఉప ఎన్నికలు ఎక్కడ జరిగినా ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సమాధానం అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రజా దర్బార్ దరఖాస్తుల పరిశీలన, సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు మంత్రి వెల్లడించారు. పూర్తి స్థాయి పారదర్శకతతో దరఖాస్తులన్నింటినీ పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నార

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Print